



# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను


విశాఖపట్నం, గురువారం 04-08-2022 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 272 పేజీలు : 08 వెల : 1 రూపాయి


# చిరు వ్యాపారులు చేసేది గొప్ప సేవ

**'జగనన్న తోడు' పథకం కింద వడ్డీ లేని రుణాలను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ**

**3.95 లక్షల మందికి ఈ పథకం ద్వారా కొత్తగా రూ.395 కోట్ల వడ్డీ లేని రుణాలను సమకూర్చడంతోపాటు**

**గత ఆర్నెల్లకు సంబంధించి రూ.15.96 కోట్ల వడ్డీ రీయింబర్స్‌మెంట్‌ను సీఎం జమ చేశారు.**



అమరావతి, (విజయభాను న్యూస్) : చిరు వ్యాపారులు చేసేది గొప్ప సేవ అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కొనియాడారు. చిరు వ్యాపారుల కష్టాలు తన పాదయాత్రలో చూశానన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత వడ్డీ భారం లేకుండా లక్షల కుటుంబాలను ఆదుకున్నామని సీఎం అన్నారు. బుధవారం ఆయన 'జగనన్న తోడు' పథకం కింద వడ్డీ లేని రుణాలను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ చేశారు.

ఈ సందర్భంగా ఆయన సీఎం మాట్లాడుతూ, చిరు వ్యాపారులు, హస్త కళాకారులు, చేతి వృత్తుల వారికి వడ్డీకి లేని రుణాలు ఇస్తున్నామన్నారు. జగనన్న తోడు సాయం పొందుతున్న వారిలో 80 శాతం మహిళలేనని సీఎం జగన్ అన్నారు. మహిళా సాధికారితకు, సామాజిక న్యాయానికి ఇదే నిదర్శనమన్నారు. మన పాలనలో డీబీటీ.. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ అమలవుతోందన్నారు. వివిధ పథకాల ద్వారా నేరుగా రూ.1.65 లక్షల కోట్లు అందించామన్నారు. సీఎం మాట్లాడుతూ స్వయం ఉపాధిని ప్రోత్సహిస్తూ వారికి అండగా నిలుస్తున్నాం. తమకు తాము ఉపాధిని ఇవ్వడమే కాకుండా మరి కొంతమందికి కొద్దోగొప్పో ఏదో రూపంలో మిగతా వారికీ ఉపాధినిస్తున్నారు. నామమాత్రపు లాభాలతో చిరు వ్యాపారులు గొప్ప తరువాయి 2లో..



## జగనన్న తోడు ఐదవ విడత రుణ సాయం విడుదల



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : జగనన్న తోడు పథకం ద్వారా 2022 సంవత్సరానికి గాను రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారులకు వరుసగా ఐదవ విడత రుణ సాయం చేసే కార్యక్రమాన్ని బుధవారం ఉదయం తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 3,95,000 మందికి గాను 395 కోట్లు రుణ సాయం నేరుగా లబ్ధిదారుల ఖాతాలలో మీట నొక్కి జమ చేశారు. విశాఖపట్నం జిల్లాకు సంబంధించి 31,185 మంది లబ్ధిదారులకు జగనన్న తోడు పథకంకింద రూ. 31.18 కోట్లు రుణ సాయం లబ్ధి చేకూరింది. అదేవిధంగా జిల్లాలో రుణ సాయం సక్రమంగా చెల్లించిన లబ్ధిదారులకు వడ్డీ మాఫీ క్రింద మొత్తం 34,749 మందికి గాను రూ.61.67 లక్షలు జమ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ తోపుడు బండ్లపై, బుట్టల్లో సరుకులు అమ్మేవారు, ఫుట్ పాత్ లపై వ్యాపారాలు చేసేవారు , తరువాయి 4లో..

## తక్షణమే సీడ్స్ కంపెనీ మూసివేతకు ఆదేశాలు

**రాష్ట్ర పరిశ్రమల ఐ.టి వాణిజ్య శాఖ మంత్రి గుడివాడ అమరనాథ్**



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : అచ్యుతాపురం సెజ్ సీడ్స్ కంపెనీలో విషవాయువు లీకేజీపై ఏపీ ప్రభుత్వం సీరియస్‌గా స్పందించింది. తక్షణమే సీడ్స్ కంపెనీని మూసివేయాలని ఆదేశాలు జారీ చేసింది. తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు ఫ్యాక్టరీ తెరవకూడదని ఆదేశించింది. బాధితులకు మెరుగైన వైద్యం అందేలా అన్ని చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహరెడ్డి ఆదేశించారు. అచ్యుతాపురం సెజ్‌లో గ్యాస్ లీకైన ఘటనపై ఏపీ పరిశ్రమలశాఖ మంత్రి తరువాయి 4లో..

## ఏపీలో కోస్తా తీరానికి కోత ముప్పు

**రాజ్యసభలో వి.విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు**



న్యూఢిల్లీ, (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర కోత ముప్పు ఎదుర్కొంటున్న తీర ప్రాంతం 20 శాతం పైనే ఉన్నట్లుగా ఇంకాయిస్ (ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్‌ఫర్‌మేషన్ సర్వీసెస్) అధ్యయనంలో తేలినట్లు హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ వెల్లడించారు. రాజ్యసభలో బుధవారం వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి తరువాయి 2లో..

## గవర్నర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన సీఎం జగన్

అమరావతి (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌కు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. చరవాణి ద్వారా గవర్నర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళ జీవితం గడపాలని సీఎం జగన్ ఆకాంక్షించారు. గవర్నర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ సీఎం జగన్ ట్వీట్ కూడా చేశారు.



ఫైల్ ఫోటో

## టెన్త్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలు విడుదల..

అమరావతి: పదో తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు బుధవారం (నేడు) విడుదలయ్యాయి. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ విజయవాడలో ఉదయం 10 గంటలకు ఈ ఫలితాలను విడుదల చేశారు. 64.23 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఫలితాలను www.sakshieducation.com లో చెక్ చేసుకోవచ్చు. టెన్త్ సప్లిమెంటరీకి 2,02,648 దరఖాస్తు చేయగా.. 191800 మంది పరీక్షలు రాశారు. బాలురులో పాసైన వారి సంఖ్య 66458 ఉత్తీర్ణతా శాతం 60.83 శాతం. పాసైన బాలికల సంఖ్య 56678. ఉత్తీర్ణత శాతం 68.76 శాతం. మొత్తంగా బాలికలు, బాలురు కలుపుకుని 1,23,231 మంది పాసయ్యారు. అత్యధికంగా ప్రకాశం జిల్లాలో 87.52 శాతం ఉత్తీర్ణత రాగా.. పశ్చిమగోదావరి జిల్లా అత్యల్పంగా 46.66 శాతం ఉత్తీర్ణులయ్యారు. రెగ్యులర్, అడ్వాన్స్ సప్లిమెంటరీతో కలుపుకుని మొత్తంగా పదవ తరువాయి 2లో..





# రెడ్ క్రాస్ యూత్ వింగ్ ఏర్పాటు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) :

ఇండియన్ రెడ్ క్రాస్ స్టేట్ ప్రసిడెంట్ గౌరవనీయులు గవర్నర్ బిస్వభుషన్ హరిచంధన్ పుట్టినరోజు సందర్భముగా రెడ్ క్రాస్ ఛైర్మడ్ డా. ఆరుమల్ల శ్రీధర్ రెడ్డి ప్రోత్సాహం తో వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి వి జి డి ప్రసాద్ రెడ్డి పూర్తి సహకారంతో మరియు రెడ్ క్రాస్ చైర్మన్ డా.శివ నాగేంద్ర రెడ్డి పూర్తి సహాయ సహాకారాలతో ఆంధ్రా విశ్వ విద్యాలయం లో మొట్టమొదటి పూర్తి స్థాయి రెడ్ క్రాస్ యూత్ వింగ్ ను ఏర్పాటు చేయడము జరిగింది. ఇండియన్ యూత్ రెడ్ క్రాస్ విభాగానికి సోషల్ వర్క్ విభాగాధిపతి డాక్టర్ హరినాథ్ చీఫ్ నోడల్ అధికారిగా, మరియు సీనియర్ యూత్ ఆఫీసర్ గా ఆంధ్రా యూనివర్సిటీ అంబేడ్కర్ కాలేజ్ ఆఫ్ లా విద్యార్థి శెట్టిబతుల సుభాష్ నియమితులు అయ్యారు. ఈరోజు ఆంధ్రా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి,వి. జీ. డి ప్రసాద్ రెడ్డి చేతుల మీదగా ఇద్దరు ఉత్తర్వులు అందుకున్నారు, త్వరలోనే పూర్తి స్థాయిలో యూత్ రెడ్ క్రాస్ వింగ్ ను శక్తివంతమైన సేవసైనిక విభాగంగా మార్చడంలో పూర్తి కృషి చేస్తాం అని తెలిపారు.ఆంధ్రా విశ్వవిద్యాలయం లో మొట్టమొదటిగా యూత్ రెడ్ క్రాస్ ను విజయవంతంగా ఏర్పాటు చేయడంలో శెట్టిబతుల సుభాష్ కృషి అభినందనీయం.

దీనితో పాటుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఇండిపెండెన్స్ వారోత్సవాల్లో యూత్ రెడ్ క్రాస్ contingent కు సుభాష్ ఆంధ్రా విశ్వవిద్యాలయం నుండి ఎంపిక అయినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సెక్రటరీ పి రవికుమార్, డీసీ దిలీప్,ఆంధ్రా విశ్వవిద్యాలయం విద్యార్థులు ఎల్,కిరణ్మయి, ఎం.మహేష్ కే.పవన్ కుమార్, ఎం ఉమా మనికంటేశ్వర రావ్ , న్ హృద్య లు పాల్గొన్నారు.



## గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించేందుకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని నగర మేయర్ వెంకట కుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె ఉత్తర నియోజకవర్గం పరిధిలోని 44వ వార్డు పరిధిలో అక్కయ్యపాలెం, సాదీఖానా తదితర ప్రాంతాల్లో ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు, కార్పొరేటర్ వైఎస్ఆర్ సిపి ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావుతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించేందుకు నియోజకవర్గంలో పర్యటించడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గం పరిధిలోని ప్రజలు కష్టాలు, వారి విన్నపములు తెలుసుకుంటూ వారికి అవసరమైన మౌలిక వసతులు, సంక్షేమ పథకాల వివరాలను తెలుసుకొని వాటిని అమలు చేసేందుకు కృషి చేయాలనే ఉద్దేశంతో మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలతో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఇప్పటివరకు అమలు చేస్తున్న సంక్షేమము, అభివృద్ధికి సంబంధించి పథకాలను ప్రజలకు వివరించడం జరిగిందని తెలిపారు. నగర ప్రజల నుండి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన వస్తుందని తెలిపారు. వార్డు ప్రజలు జగనన్న దయవల్ల సంక్షేమ పథకాలు అందుతున్నాయని, నవరత్నాలులో భాగంగా జగన్ అందిస్తున్న పథకాలు బాగున్నాయని తెలిపారని అన్నారు. ఇంకా కొన్ని సమస్యలు ప్రజలు వివరించారని వాటిని త్వరలోనే నెరవేరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అనిల్ కుమార్ రాజు, సారిపల్లి గోవింద, అల్లు శంకర్ రావు వైయస్సార్ సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## డిఎస్‌టి సదస్సులో పాల్గొన్న ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



ఆంధ్రవిశ్వవిద్యాలయం (విజయభాను న్యూస్) : భారత శాస్త్ర సాంకేతిక విభాగం నిర్వహించిన వర్చువల్ సదస్సులో ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత పాల్గొన్నారు. బుధవారం ఉదయం డిఎస్‌టి నూతంనగా ప్రభుత్వ విశ్వవిద్యా లయాలలో పరిశోధనలను పెంపాం దించే విధంగా నూతనంగా సెర్బ్-శ్యూర్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో పరిశోధన సంబంధమైన వనరుల కల్పన, పరిశోధన ఆసక్తి పెంపొందించడం ప్రధానంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సదస్సులో ఏయూ రీసెర్చ్, డెవలప్‌మెంట్ డీన్ ఆచార్య కె.బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర పంటల యాజమాన్యం లో చప్పట్లు

## నీలంపేట లో వ్యవసాయ అధికారి డి.అప్పారావు

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం : మండలంలోని గబ్బాడ రైతు భరోసా కేంద్రం లో గల నీలంపేట గ్రామంలో పొలంబడి కార్యక్రమం ను నిర్వహించారు. పొలంబడి కార్యక్రమంలో ఒక గ్రామంలో పది హెక్టార్లలో 30 మంది రైతులతో పొలంబడి కార్యక్రమం ను, 14 వారాలపాటు పంట వేసిన మొదలుకొని, కోత దశ వరకు ఉన్న వివిధ దశల గురించి రైతులకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని వ్యవసాయ అధికారి డి అప్పారావు తెలిపారు. ముఖ్యమైన అంశాలు ఏమనగా ఆరోగ్యకరమైన పంటను పండించడం, మిత్ర పురుగులను సంరక్షించుకోవడం, రైతును తన పొలంలో తానే శాస్త్రవేత్తగా తయారు చేయడం, వారం వారం చేనును క్షుణ్ణంగా పరిశీలించడం అనే అంశాలపై ఆధారపడి ఉంటుంది నీ వ్యవసాయ అధికారి తెలిపారు. పొలంబడి కార్యక్రమంలో రైతులకు విత్తన శుద్ధి చేసుకోవడం, విత్తన మొలక పరీక్షలు





నిర్వహించడం, మానవునిపై పురుగుమందుల విష ప్రభావం ఏ విధంగా ఉంటాయి రైతులకు బ్యాలెట్ బాక్స్ విధానం ద్వారా పరీక్షలు నిర్వహించడం, మట్టి నమూనాలు సేకరణ, కాలిబాటలు తీయడం వలన లాభాలు, రక్షిస్తావురాలు ఏర్పాటు, మొక్కల సాంద్రత, ఎరువులు వినియోగం, విత్తన మోతాదు, కలుపు నివారణ మరియు రైతులతో ఖచ్చితంగా శత్రువులను మిత్ర పురుగులను గుర్తించడం, సాగు ఖర్చు తగ్గించుట, కీలక దశలో తీసుకునే జాగ్రత్తలు అనవసరంగా ఎరువులు వినియోగం పురుగు మందులు వినియోగం గురించి తెలియజేయడం జరిగింది. పొలంబడి కార్యక్రమంలో రైతును శాస్త్రవేత్తగా తయారు చేయడం పొలంబడి యొక్క ముఖ్య ఉద్దేశం అని వ్యవసాయ అధికారి డి. అప్పారావు తెలిపారు ఈ కార్యక్రమంలో రైతులు విఏఏలు పి. వెంకటరమణ, డి టి లక్ష్మణరావు, వి హెచ్ ఏ లు నీలవేణి ,మౌనిక, అహల్య, ఎంపీ ఈఓ లు ప్రసాదు, సుజాత, దివ్య పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# చిరు వ్యాపారులు చేసేది గొప్ప సేవ

సేవలు అందిస్తున్నారు. వీరు చేసేది వ్యాపారం అనే కన్నా.. గొప్ప సేవ అనడంలో ఏమాత్రం సంకోచించాల్సిన అవసరంలేదు. ఇలాంటి చిరు వ్యాపారుల తోపాటు సంప్రదాయ చేతివృత్తులవారికీ ఇస్తున్నాం. వడ్డీ వ్యాపారులమీద ఆధారపడకుండా, అధిక వడ్డీల భారాన్ని మోసే అవసరం లేకుండా వీరికి తోడుగా నిలుస్తున్నాం. వేయి రూపాయలకు రూ.100లు రోజు వడ్డీగా కట్టాల్సిన పరిస్థితులు గురించి నాకు పాదయాత్రలో చెప్పారు. నడ్డి విరిచే వడ్డీల భారాన్ని తప్పించి వీరికి అండగా నిలవడానికి ఈ పథకాన్ని వర్తింపు చేస్తున్నాం. చెప్పిన మాటకు కట్టుబడి జగనన్న తోడు పథకంద్వారా చిరువ్యాపారులు, హస్తకళాకారులు, సంప్రదాయ చేతివృత్తుల వారిని వారికాళ్లమీద వారిని నిలబెట్టేలా వడ్డీలేని రుణాలు ఇస్తున్నాం. దేశవ్యాప్తంగా 34 లక్షలమంది వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు, బ్యాంకులద్వారా తోడ్పాటు పొందితే.. అందులో దాదాపు సగంమందికి మన రాష్ట్రంలోనే రుణాలు పొందుతున్నారు. దీనికి సహకరించిన ప్రతి బ్యాంకుకూ మనస్ఫూర్తిగా కృజ్ఞతలు పొందుతున్నాం. సకాలంలో చెల్లించి రెండోసారి కూడా రుణం తీసుకున్నవారు 5.08 లక్షలమంది ఉన్నారు. వీరిందరి వడ్డీ భారాన్ని ప్రభుత్వంమే భరించింది ప్రతి ఆరు నెలలకు ఒకసారి నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి వడ్డీని జమచేస్తున్నాం. రుణం తీరిన తర్వాత తిరిగి రుణం పొందడానికి అర్హులవుతారు. ఒకసారి రుణాన్ని సకాలంలో చెల్లించి మళ్లీ తిరిగి రుణం పొందడానికి అర్హులు, ఇలా రుణం పొందేటప్పుడు రుణం మొత్తాన్ని ప్రతి విడతకూ రూ.వేయి చొప్పున పెంచేదిశగా బ్యాంకులతో మాట్లాడుతున్నాను సకాలంలో రుణాలు చెల్లించిన వారికి రూ.48.48 కోట్లు వడ్డీలకింద ప్రభుత్వమే చెల్లించింది. గత ఆరునెలలకు సంబంధించిన రూ.15.96 కోట్ల వడ్డీని బటన్ నొక్కి రీయింబర్స్ చేస్తున్నాం. నేరుగా వారి ఖాతాల్లోనే జమచేస్తున్నాం జగనన్న తోడు ద్వారా లబ్ధి పొందినవారిలో 80శాతం మంది అక్క చెల్లెమ్మలే ఉన్నారు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అక్క చెల్లెమ్మలే మరో 80శాతం మంది ఉన్నారు. ఇది మహిళా సాధికారితకు, సామాజిక న్యాయానికి కూడా నిదర్శనం గత ప్రభుత్వంలో ఇలాంటి కార్యక్రమాలు జరగలేదు. చిరు వ్యాపారులకు తోడుగా నిలవాలన్న ఆలోచన ఏరోజూ కూడా గత ప్రభుత్వంలో చేయలేదు గత ప్రభుత్వ పాలకులకు మనసు అనేది లేదు కాబట్టి.. ఇలాంటి కార్యక్రమాలు ఎప్పుడూ చేయలేదు వారిది పెత్తందారీ మనస్తత్వం వారు బాగుంటే చాలు.. దుష్టచతుష్టయానికి మంచి జరిగితే చాలు:

దోచుకో.. పంచుకో.. తినుకో.. పద్ధతి వారిది ఇప్పుడు మనం డీబీటీ అమలు చేస్తున్నాం. లంచాలకు ఆస్కారం లేకుండా ప్రత్యక్ష నగదు బదిలీ చేస్తున్నాం. నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే జమచేస్తున్నాం. జగనన్న తోడు ద్వారా లబ్ధి పొందుతున్న చాలామందికి కూడా మన ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక పథకాలు అందుతున్నాయి ప్రతి కుటుంబానికీ కనీసం 3-4 పథకాలు అందుతున్నాయి అప్పుడూ అదే బడ్జెట్.. ఇప్పుడూ అదే బడ్జెట్.. కాని ఈ పథకాలు గత ప్రభుత్వంలో ఎందుకు లేవు? అప్పుల్లో చూసినా.. గత ప్రభుత్వంతో పోలిస్తే.. అప్పులు తక్కువే సీఏజీ ప్రకారం ఇప్పుడు పథకాలు ఎందుకు అందుతున్నాయంటే.. ఎక్కడా లంచాలు లేవు, వివక్షలేదు, అవినీతి లేదు.

# టెన్త్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలు విడుదల..

తరగతి పరీక్షలకి 6,06,070 పరీక్షలకి హాజరు కాగా.. 5,37,491 మంది ఉత్తీర్ణతా సాధించారు. మొత్తంగా ఉత్తీర్ణతా శాతం 88.68. ఈ ఒక్క సంవత్సరమే అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలలో పాసైనవారిని రెగ్యులర్ పాస్‌గా పరిగణిస్తామని, కోవిడ్ కారణంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని మంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడించారు.

## ఏపీలో కోస్తా తీరానికి
# కోత ముప్పు

అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ ఈ విషయం తెలిపారు. రాష్ట్రంలోని 43.35 శాతం తీరానికి అతి తక్కువగాను, 33.27 శాతం తీరానికి ఓ మోస్తరు కోత ముప్పు ఉన్నట్లుగా ఇన్‌కాయిస్ అధ్యయనం పేర్కొనట్లు తెలిపారు. కోత ముప్పు అతి తీవ్రస్థాయిలో ఉన్న ప్రాంతం 0.55 శాతం ఉన్నట్లు మంత్రి చెప్పారు. సముద్రమట్టం పెరగకుండా నియంత్రించే చర్యల కోసం జాతీయ విపత్తు ఉపశమన నిధి (ఎన్డీఎంఎఫ్)కి 15 వేల కోట్ల రూపాయలు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. దీనికి అదనంగా తీరప్రాంత కోత వలన నిరాశ్రయులైన వారికి పునరావాసం కల్పించేందుకు జాతీయ విపత్తు సహాయ నిధి నుంచి మరో వేయి కోట్ల రూపాయలు కేటాయించామని చెప్పారు. జాతీయ స్థాయిలో నేషనల్ డిసాస్టర్ రిస్క్ మేనేజ్‌మెంట్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని 15వ ఆర్థిక సంఘం చేసిన సిఫార్సులకు అనుగుణంగా ఈ సంస్థను నెలకొల్పి 2021-22 నుంచి 2025-26 కాలానికి ఈ సంస్థకు 68 వేల 463 కోట్ల రూపాయలు కేటాయించినట్లు మంత్రి తెలిపారు.

ఈ నిధిని ఎన్డీఆర్ఎఫ్, ఎన్డీఎంఎఫ్ సంస్థలకు 80-20 నిష్పత్తిలో విభజించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం 2021 ఫిబ్రవరిలో ఎన్‌డీఎంఎఫ్‌ను నెలకొల్పింది. ఇలాంటి సంస్థలనే ఎస్‌డీఎంఎఫ్ పేరిట ఏర్పాటు చేయవలసిందిగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చిన సలహా మేరకు ఇప్పటికి 21 రాష్ట్రాలు ఎస్‌డీఎంఎఫ్‌లను ఏర్పాటు చేశాయని మంత్రి వివరించారు. సముద్ర కోతల వలన తీర ప్రాంతాలకు ఎదురవుతున్న ముప్పును దీటుగా ఎదుర్కొనేందుకు ఎర్త్ సైన్సెస్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సంస్థలు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాలు అందిస్తూ సాంకేతికపరమైన పరిష్కార మార్గాలను సూచిస్తున్నాయని ఆయన చెప్పారు.

## కేంద్ర సాయుధ పోలీసు దళాల
# ఉద్యోగాల్లో రిజర్వేషన్లు

న్యూఢిల్లీ : కేంద్ర సాయుధ పోలీసు దళాల్లో ఉద్యోగాల భర్తీ రిజర్వేషన్ విధానాన్ని అనుసరించే జరుగుతుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ పేర్కొన్నారు. రాజ్యసభలో బుధవారం శ్రీ విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ సైనిక దళాల్లో ఉద్యోగాల భర్తీ కుల ప్రాతిపదికన జరగదని చెప్పారు. అయితే ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఆర్థికంగా వెనకబడ్డ తరగతులకు కల్పించిన రిజర్వేషన్ ప్రాతిపదికపైనే ఉద్యోగ ఖాళీల భర్తీ జరుగుతుంది. షెడ్యూల్డ్ కులాల కోటాలో భర్తీ కాకుండా మిగిలిపోయిన ఖాళీలను తదుపరి నిర్వహించే నియామకంలో భర్తీ చేస్తామని మంత్రి తెలిపారు.

# పరవాడలో ఘనంగా కాకాని వెంకటరత్నం జయంతి



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అజాది కా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ కమిటీ హాల్ లో కి.శే. కాకాని వెంకటరత్నం జయంతి సందర్భంగా అయిన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన పరవాడ ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు ... ఈ సందర్భంగా పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు మాట్లాడుతూ కాకాని వెంకటరత్నం (1900 - 1972) స్వాతంత్ర్య పోరాట సమరయోధుడు అనిఆంధ్రప్రదేశ్ శాసన సభ్యునిగా, మంత్రిగా సేవలు అందించి, 1972లో జరిగిన జై ఆంధ్ర ఉద్యమంలో కీలక నాయకుడిగా పనిచేస్తూ అసువులు బాసారు. తుదిశ్వాస వరకూ జై ఆంధ్ర ఉద్యమం కోసం పోరాడారు అన్నారు. ఉక్కు కాకానిగా పేరొందారు.కాకాని వెంకటరత్నం మహాత్మ గాంధీ ఉపదేశాలతో స్ఫూర్తి పొంది రాజకీయ రంగప్రవేశం చేశారు. 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని రెండేళ్ల జైలు శిక్ష కూడా ఆయన అనుభవించారు అని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బూస అప్పలరాజు, పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పల నాయుడు, పరవాడ ఉప సర్పంచ్ బండారు రామరావు, నాయుడు పాలెం సర్పంచ్ కుంద్రపు వరలక్ష్మి సీతారామయ్య, మండల పార్టీ అధ్యక్షులు బొద్దపు చిన్నారావు, వాడ చీపురుపల్లి ఎంపీటీసీ గెడ్డం పుష్ప చందరరావు, ఇఒఆర్ డి పద్మజ , పంచాయతీ కార్యదర్శులు అచ్చుత రావు, నాగ బూసన్, నిహారిక, ప్రభుత్వ అధికారులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ పింఛన్లు కానుక



దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : అర్హులైన వారందరికీ పార్టీలతో ప్రమేయం లేకుండా పెన్షన్ అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే సాధ్యమని ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు అన్నారు. స్థానిక గ్రామ సచివాలయం 2 లో బుధవారం కొత్తగా మంజూరైన పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ గ్రామ అభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు సహకారంతో గ్రామంలో 29 మంది లబ్ధిదారులకు మంజూరు చేశారని తెలిపారు. మండలంలోని 176 మంది లబ్ధిదారులకు కొత్తగా పెన్షన్లు మంజూరు అయ్యాయని తెలిపారు. అంతేకాకుండా వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు పేదలకు అందుతున్నాయని ఎటువంటి దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా వారి బ్యాంకు ఎకౌంట్లో జమ అవుతుందని తెలిపారు. వీటితోపాటు జగనన్న చేయూత కార్యక్రమంలో ఎంతోమంది చిరు వ్యాపారస్తులకు ఏడాదికి 10 వేలు చొప్పున వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నారని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని గ్రామ పంచాయతీల్లో సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండేటట్టు చేస్తున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ మాలిబాబు ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి, వార్డు మెంబర్లు గాలి లక్ష్మి, కొల్లి ఈశ్వరరావు, ఎడ్ల బంగారయ్య, సృజన సచివాలయ సిబ్బంది గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు

## నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమా శంకర్‌గణేష్



మాకవరపాలెం (విజయభాను న్యూస్) : ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం మాకవరపాలెం మండలం గంగవరం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు ఘన స్వాగతం లభించింది. మహిళలు హారతులు పట్టారు. అనంతరం గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాలు ఏ విధంగా అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. అనంతరం జగనన్న కాలనీకి శంకుస్థాపన చేశారు. కొత్తగా మంజూరైన పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలు, రాజకీయాలు చూడకుండా అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రుత్తల సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు రుత్తల వాసు, నాయకులు పెట్ల భద్రాచలం, ఎంపిటిసి చిటికెల సుబ్బలక్ష్మి, ఎంపిడిఒ అరుణశ్రీ, తహశీల్దార్ ప్రసాదరావు, వైసిపి నాయకులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## 50 సంవత్సరాలు చరిత్ర కలిగిన సరస్వతి పార్క్

## సూపర్ స్టార్ కృష్ణ &మహేష్ బాబు ఫాన్స్ అసోసియేషన్ వారికి జరుగుతున్న అన్యాయం



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : సూపర్ స్టార్ ప్రిన్స్ మహేష్ బాబు జన్మదినము సందర్భంగా ఇండస్ట్రీ పెద్దలు ఆదేశానుసరం రాష్ట్రము అంతటా అన్ని సెంటర్లలో సూపర్ స్టార్ మహేష్ బాబు గారు పోకిరి చిత్రం ఆగష్టు 9వ తేదీన విశాఖపట్నం శరత్ డియటర్ లో వేయటానికి గాయత్రి దేవి ఫిలిమ్స్ అధినేత బి.సత్యనారాయణ (సతీష్) ద్వారా ఉత్తరాంధ్ర లో అన్ని డియటర్ల బాధ్యత ఆన్ లైన్ బుకింగ్ లో టికెట్స్ ఇచ్చే విధంగా అప్పగించారు. కాకపోతే విశాఖపట్నం వరకు వచ్చేసరికి శరత్ డియటర్ యాజమాన్యం & మేనేజర్ తో కుమ్మక్కు డిస్టిబ్యూటర్ సతీష్ టికెట్స్ ఆన్ లైన్ లో పెట్టకుండా వేరొక వ్యక్తులుకు సుమారుగా 500 టికెట్స్ ఇచ్చి బ్లాక్ మార్కెట్ ప్రోత్స హిస్తున్నారు. కావున 50 సంవత్సరాలు చరిత్ర కలిగిన సరస్వతి పార్క్, విశాఖపట్నం సూపర్ స్టార్ కృష్ణ & మహేష్ బాబు అసలు సిసలైన అభిమానులు కు ఒక్క టికెట్ చేరకుండా, బుకింగ్ లో కూడా లేకుండా వేరొక వ్యక్తులు కు శరత్ డియటర్ మేనేజర్ అస్తం తో అందరూ వాటాలు వేసి పంచుకుంటున్నారు.

# జగనన్న పథకాలుతో అన్ని వర్గాలకు లబ్ధి



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : జగనన్న పథకాలుతో అన్ని వర్గాల ప్రజలు లబ్ది పొందుతున్నారని మాజీ ఎంపీపీ చేకూరి శ్రీనువాసురాజు అన్నారు. బుధవారం వెదురువాడ లో కొత్తగా మంజూరైన పింఛన్లను మాజీ ఎంపీపీ చేకూరి శ్రీనువాసరాజు చేతులు మీదుగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు సహకారంతో అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పుర్రె వరలక్ష్మి, మాజీ సర్పంచ్ పుర్రె సన్యాసిరావు, మాజీ ఎంపీటీసీ సీర శ్రీనువాసరావు , వైసీపీ నాయకులు గంగూలీ శ్రీను, వార్డు మెంబెర్స్ కృష్ణ, బాలు, చిన్నా , కార్యదర్శి రజనీ వెల్ఫేర్ శివ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ నాగేశ్వరావు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు భీమిలి నీడీ వెల్ఫేర్ చేయూత



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : భీమిలి నీడీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో పదవ తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణులైన తొమ్మిది మంది పేద విద్యార్థులకు ఒక్కొక్కరికీ పది వేల రూపాయల చొప్పున మొత్తం తొంభై వేల రూపాయల సహాయాన్ని అందజేశారు. సోమవారం సాయంత్రం భీమిలి సన్ స్కూల్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో భీమిలి నీడీ వెల్ఫేర్ సభ్యులు విద్యార్థినీ విద్యార్థులకు డబ్బులు అందజేశారు. ఈ సందర్భంగా భీమిలి నీడీ వెల్ఫేర్ ప్రతినిధులు మాట్లాడుతూ కోవిడ్ సమయంలో భీమిలి ప్రజలకు ఆక్సిజన్ అందజేసే సదుద్దేశ్యంతో ప్రారంభమైన ఈ గ్రూప్ తరువాత పలురకాలైన సేవా కార్యక్రమాలతో ముందుకి వెళుతోందని అన్నారు. రక్త దాన శిబిరాలు నిర్వహించడంతో పాటు, పర్యావరణ పరిరక్షణలో భాగంగా భీమిలి లోని వివిధ కొండవాలు ప్రాంతాలలో సీడ్ బాల్స్ ను వెయ్యడం భారీ ఎత్తున చేపట్టామని చెప్పారు. అలాగే ఆగస్ట్ నెల 14 వ తారీఖున భీమిలి సన్ స్కూల్ ఆవరణలో కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నామని, ప్రజలందరూ. ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని వారు తెలియజేశారు. ఈ సేవా కార్యక్రమాలలో భాగంగా పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన పేద విద్యార్థినీ విద్యార్థులను తొమ్మిది మందిని గుర్తించి వీరందరికీ ఈ ధన సహాయాన్ని అందజేయడం జరుగుతోందని వారు చెప్పారు. సహాయం పొందిన విద్యార్థినీ విద్యార్థులు చక్కగా చదువుకొని వృద్ధిలోకి రావాలని భీమిలి నీడీ వెల్ఫేర్ సభ్యులు పిల్లలకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులతో పాటు భీమిలి నీడీ వెల్ఫేర్ సభ్యులు సూర్య శ్రీనివాస్ ముసునూరి, సన్నీ కాళ్ళ, వెంపాడ శ్రీనివాసరెడ్డి, కొత్తా రామకృష్ణ, అడిదం కిషోర్, వాండ్రాసి సతీష్, సీరపు ఉమా మహేశ్వరరావు, డాక్టర్ లావణ్య కాళ్ళ మరియు సన్ స్కూల్ హెచ్ ఎం అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

# తల్లిపాలు వారోత్సవాలు

## 35వ వార్డ్ కార్పొరేటర్ విల్లూరు భాస్కర్ రావు చేతుల మీదుగా

## గర్భిణీ సోదరీమణులకు సంపూర్ణ పౌష్టికాహారం అందజేత



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా వినూత్నంగా ఆలోచించి రూపొందించిన గొప్ప పథకం ఆహార వారోత్సవాలు తల్లిపాలు వారోత్సవాలు కార్యక్రమం ఈరోజు తల్లిపాలు వాటి తాలూకా ప్రాముఖ్యతను వివరించగా వెలకట్టలేని అమృతం కన్న విలువైన తల్లిపాలు గురించి వాటి గొప్పతనం గురించి చెప్పడం కోసం ఈరోజు 35 వార్డు దక్షిణ నియోజకవర్గం పరిధిలో తల్లిలకు పౌష్టికాహారం వైయస్సార్ సంపూర్ణ పౌష్టికాహారం అందిస్తూ అలాగే రాబోయే తరానికి పుట్టబోయే జనరేషన్ అందరికి కూడా బలంగా ఉండాలని జగన్మోహన్ రెడ్డి ఎన్నో కోట్ల రూపాయలు హెచ్చించి ఈ యొక్క వైయస్సార్ సంపూర్ణ పోషక ఆహార తల్లిపాలు వారోత్సవాలు చేపట్టడం జరిగింది కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విల్లూరు భాస్కరరావు స్థానిక పేదల ప్రజాప్రతినిధి 35వ వార్డ్ కార్పొరేటర్ విల్లూరు భాస్కర్ రావు చేతుల మీదుగా గర్భిణీ సోదరీమణులకు సంపూర్ణ పౌష్టికాహారం అందిస్తూ తల్లిపాలు వాటి ప్రాముఖ్యత గురించి కూడా వివరించడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో 35వ వార్డు శ్రీశ్రీశ్రీ దుర్గాలమ్మ అమ్మవారి టెంపుల్ చైర్మన్ నాయన మల్లి బాబు గారు ధర్మకర్త భక్తి మంగరాజు గారు యాల్ల రమణమ్మ గారు 35 వ వార్డు వర్కింగ్ ప్రెసిడెంట్ మహంతి గౌరీ శంకర్ గారు మైనార్టీ నాయకులు జహింగీర్ గారు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు శ్రేయోభిలాషులు కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయడం జరిగినది ఇట్లు మీ సోదరుడు మీ సేవకుడు 35 వ వార్డు వైసిపి కార్పొరేటర్ జీవీఎంసీ.

# రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై బాదుడే బాదుడు




**గబ్బంగి,కొత్తపల్లి గ్రామ పంచాయతీలో బాదుడే బాదుడు కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి**

అల్లూరి జిల్లా, పాడేరు (విజయభాను న్యూస్) రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై బాదుడే బాదుడు.. దంచుడే దంచుడు అనే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టిందని పాడేరు నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఎద్దేవా చేశారు. మంగళవారం పాడేరు మండలం గబ్బంగి, గుత్తుల పుట్టు పంచాయితీ కొత్తపల్లి గ్రామంలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెరిగిన విద్యుత్ చార్జీలతో పాటు విద్యుత్ కోతలకు రాష్ట్ర ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని ఆరోపించారు. ఉప్పు నుండి పప్పు వరకు డీజిల్ పెట్రోల్ నిత్యవసరాల ధరలు బాదుడే బాదుడు చేస్తూ సామాన్యుడు బతకడానికి కష్టమాయే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో అన్ని రంగాలను నాశనం చేశారని ధ్వజమెత్తారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మద్య పానం నిషేధమని, మద్య పానం నిషేధం చేయలేదని గబ్బంగి పంచాయతీ ప్రజలు స్వతగా మద్యపానం నిషేధం చేసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు.మహిళలకు అండగా ఉంటానని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి మద్యం ధరలు పెంచి ఇంటినే గుల్ల చేసే పరిస్థితి నేడు తీసుకొచ్చాడని ఆమె ధ్వజమెత్తరు. గతంలో ప్లినర్లు పెట్టి దసలవారీగా మద్యపానం నిషేధం చేస్తానని చెప్పి నేడు నేను మద్య పానం నిషేధం చేస్తానని చెప్పడం లేదని వారి మంత్రులుచేత మాట్లాడించడం చాలా విడ్డూరంగా ఉందని ఆమె అన్నారు. ఈరోజు మద్యం షాపులన్నీ ప్రభుత్వ పరం చేసుకొని, జె బ్రాండ్స్ పెట్టి ఎట్లు పెంచి అదికూడా సరిపోక బారులు అంటూఏదైతే మీ వైసీపీ బడాబాబుల ఉన్నారో వారంతా కోట్లకు పడగెత్తి వేలం పాటలు పెట్టుకొంటున్నారో ఇంతకన్నా చిగ్గుచేటు మరొకటి లేదని అన్నారు. ఒక చేతితో సంక్షేమ పథకాలు ఇస్తూనే మరోవైపు లాక్కుంటున్నారని ఆమె ఎద్దేవా చేస్తారు. ఇప్పుడు మీ మాయ మాటలు విని ప్రజలు ఎవరూ లేరని రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుని గెలిపించి ముఖ్యమంత్రి చేసుకుంటామని పాడేరు నియోజకవర్గం లో తెలుగుదేశం జెండా ఎగరేస్తామన్నారు.

# విజయభాను సంపాదకీయం

## మీటర్లపై అంత మక్కువా?

వ్యవసాయ పంపు సెట్లకు విద్యుత్ మీటర్లు బిగింపుపై రైతుల ఆందోళనలు వెల్లువెత్తినా ముందుకే వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వెళ్లడం సమంజసం కాదు. విద్యుత్ రాయితీలకు మంగళం పాడేలా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వినాశకర సంస్కరణల్లో భాగంగా బిగిస్తున్న ఈ స్మార్ట్ మీటర్లపై దేశవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. మన రాష్ట్రంలో శ్రీకాకుళంలో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిననాడే రైతాంగం నిరసించింది. అయినా వివిధ రకాల బెదిరింపులతో ప్రభుత్వం ముందుకెళ్లింది. కర్నూలులో, అనంతపురంలో కూడా అన్నదాతలు మీటర్ల బిగింపుపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కానీ ప్రభుత్వం తాను పట్టిన కుందేటికి మూడేకాళ్లు అన్న చందంగా ముందుకెళ్తోందే తప్ప రైతుల అభ్యంతరాలను పట్టించుకోవడం లేదు. వ్యవసాయ పంపు సెట్లకు విద్యుత్ మీటర్లు బిగిస్తే జరిగే మేళ్లపై రైతులకు అవగాహన కల్పించాలని, లేఖలు రాయాలని ఇంధన శాఖపై గురువారం నాడు జరిగిన సమీక్షా సమావేశంలో ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారు. రైతాంగ ఆందోళనలను ప్రభుత్వ పెద్దలు అవగాహనలేమిగా భావించడం తగదు. వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ అమల్లోకి తీసుకొచ్చిన వైఎస్ రాజశేఖరరెడ్డి జన్మదినాన్ని 'రాష్ట్ర రైతు దినోత్సవం'గా నిర్వహిస్తూ వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పథంలో పరుగులెట్టిస్తామని ప్రచార బాకాలు మోగిస్తున్న వైసిపి ప్రభుత్వం ..ఇప్పుడు ఆ ఉచిత విద్యుత్‌కే ఎసరు పెట్టే మీటర్ల బిగింపును సమర్థించుకోవడం సిగ్గుచేటు.

వాస్తవానికి కేంద్రం ప్రతిపాదించిన విద్యుత్ సంస్కరణలను అమల్జేస్తున్న ప్రతిచోటా రైతన్నలు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూనేవున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని మీరట్ ప్రాంతంలో పలు గ్రామాలకు చెందిన 600 మంది రైతులు కోపోద్రిక్తులై తమ పంపు సెట్లకు బిగించిన స్మార్ట్ మీటర్లను పీకేసి స్థానిక విద్యుత్ కార్యాలయంలో పడేశారు. వారానికే ఏకంగా రూ.5 వేల నుంచి రూ.8 వేలు వరకు బిల్లులు రావడమే వీరి ఆగ్రహానికి కారణం. జాతీయ మీడియాలోనూ, సామాజిక మాద్యమాల్లోనూ ఈ ఘటన సంచలనమైంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి అనుంగుశిష్యుడైన యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్..ఎన్నికల సమయంలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చారు.

ఆ హామీకి నీళ్లొదిలేసి ఇప్పుడు స్మార్ట్ మీటర్లను బిగించడంతో రైతుల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. వ్యవసాయ విద్యుత్ సబ్సిడీలపై కత్తిని వేలాడదీసిన ప్రతి రాష్ట్రంలోనూ విద్యుత్ మీటర్లపై ఇదే తరహాలో వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ప్రపంచ బ్యాంకు తొలితరం విద్యుత్ సంస్కరణల కత్తిదూసినప్పుడు నాటి టిడిపి ప్రభుత్వం రైతాంగాన్ని బలిపెట్టాలని ప్రయత్నించగా ఆ నాటి చారిత్రత్మాక విద్యుత్ పోరాటం పాలకుల గుండెల్లో రైళ్లను పరిగెత్తించింది. వైఎస్‌ఆర్ ప్రభుత్వం ఉచిత విద్యుత్ అమల్జేసింది. ఆ తర్వాత టిడిపితో సహా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలేవీ వాటి జోలికి వెళ్లలేదు. కానీ యువజన, శ్రామిక, రైతు (వైఎస్‌ఆర్) అంటూ పార్టీ పేరులోనే రైతు పేరు తగిలించుకున్న వైసిపి సర్కార్ ఇప్పుడు మీటర్ల పేరుతో 'సాహసం' చేస్తోందని, ఈ మీటర్లే వైసిపి ప్రభుత్వానికి ఉరితాళ్లు అవుతాయని రైతులు ధర్మాగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

యుపి తదితర రాష్ట్రాల్లో వ్యతిరేకత వ్యక్తంకావడంతో కేంద్రంలోని మోడీ సర్కార్ విద్యుత్ మీటర్ల విషయంలో పునరాలోచన చేస్తున్నది. దేశంలోనే అత్యధిక పంపు సెట్లు కలిగియున్న తెలంగాణలో అక్కడి ప్రభుత్వం ఈ విషయంలో కాస్త వివేకంతో నడుచుకుంటోంది. కేంద్రం తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణలు వినాశకరమైనవని వాటిని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. అందువల్ల ఏపి ప్రభుత్వం కూడా అన్నదాతలకు కూడా మేలు ఏదైనా చేయాలనుంటే వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌ను అందిస్తామంటూ ఒక చట్టం చేయాలి. వ్యవసాయ పంపు సెట్లకు మీటర్ల బిగింపును ఉపసంహరించుకోవాలి. కేంద్రం ఒత్తిళ్లకు లొంగిపోకుండా ఎదురు నిలిచి రాష్ట్ర హక్కుల కోసం పోరాడాలి.

# తక్షణమే సీడ్స్ కంపెనీ మూసివేతకు ఆదేశాలు



గుడివాడ అమర్‌నాథ్ స్పందించారు. గతంలో జరిగిన విష వాయువు లీకేజీపై విచారణ జరుగుతుండగా మరోసారి ప్రమాదం జరగడం దురదృష్టకరమన్నారు. జరిగిన ప్రమాదానికి సీడ్స్ కంపెనీయే బాధ్యత వహించాలన్నారు. విషవాయువు లీకేజీ సంఘటనలో గాయపడిన బాధితులను ఎన్టీఆర్ ప్రభుత్వ హాస్పిటల్‌లో మంత్రి పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

సీడ్స్ యూనిట్‌లో 121 మంది అస్వస్థతకు గురైనట్లు మంత్రి అమర్‌నాథ్ తెలిపారు. అస్వస్థతకు గురైన వారిని అయిదు ఆసుపత్రుల్లో జాయిన్ చేశామని, బాధితుల్లో ఎవరికీ ప్రాణాపాయం లేదని తెలిపారు. బాధితుల చికిత్సకు ఎంత ఖర్చైనా ప్రభుత్వమే భరిస్తుందని వెల్లడించారు. కాంప్లెక్స్ రసాయనాలు ఉన్నట్లు ప్రాథమిక నివేదికలో తేలిందన్నారు. జరిగిన ప్రమాదంపై నమూనాలను ఐసీఎమ్ఆర్‌కు పంపుతున్నట్లు చెప్పారు. జరిగిన తప్పు పునరావృతం కాకుండా సీడ్స్ కంపెనీ చూసుకోవాలని హెచ్చరించారు. ప్రస్తుత ప్రమాదంపై ఉన్నత స్థాయి కమిటీ విచారణకు ఆదేశించామని తెలిపారు. చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర స్థాయిలో ఉన్న పరిశ్రమలు అన్నింటిపైన సేఫ్టీ అడిట్ జరుగుతుందని వెల్లడించారు. రెండు నెలల క్రితం ఇదే కంపెనీలో ప్రమాదం జరిగిందని గుర్తుచేసిన మంత్రి దీనిపై కమిటీ వేశామని, ఇంకా విచారణ జరుగుతుందన్నారు. గత ప్రమాదంలో క్లోరిఫైపాలిష్ అనే రసాయనాలు ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించామని, దీనిపై సీడ్స్ కంపెనీకి నోటీసులు కూడా జారీ చేశామన్నారు.

## జగనన్న తోడు ఐదవ విడత రుణ సాయం విడుదల

సైకిల్ , వాహనాలపై వస్తువులు అమ్మేవారు , కొండపల్లి, ఏటికొప్పాక కొయ్యబొమ్మల లాంటి సాంప్రదాయ హస్తకళలపై ఆధారపడే వారికి రూ.10వేల వరకు వడ్డీ లేని రుణం ఇస్తున్నామని పేర్కొన్నారు. కాగా జగనన్న తోడు లబ్ధి విడుదల కార్యక్రమాన్ని రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి ప్రారంభించగా, జిల్లా స్థాయిలో కలెక్టరేట్ వి.సి హాలులో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ అనంతరం విశాఖపట్నం జిల్లాలో లబ్దిదారులకు మంజూరైన రూ.31,18,50,000 మొత్తాన్ని మెగా చెక్కు రూపంలో జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లిఖార్జున , ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే ఎం.శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ రవీంద్రబాబు, విఎమ్ఆర్డిఎ ఛైర్పర్సన్ ఏ. విజయ నిర్మల తో కలిసి లబ్దిదారులకు అందజేసారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఎమ్మెల్యే ముత్తం శెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ చిరువ్యాపారులు మరియు సాంప్రదాయ వృత్తిదారుల జీవితాల్లో మరిన్ని కాంతులు తీసుకురావాలని, వారి వ్యాపార, జీవనోపాధి కార్యక్రమాలకు ఈ డబ్బును వినియోగించుకొని ఆర్ధికంగా అభివృద్ధి చెందాలని ఈ పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు.

ఎమ్మెల్సీ రవీంద్రబాబు మాట్లాడుతూ ముఖ్యంగా రోడ్లపై ఎటువంటి సహాయ సహకారాలు లేని నిరు పేద వ్యాపారులకు ఎటువంటి హామీ లేకుండా రుణం మంజూరు ద్వారా ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు విఎమ్ఆర్డిఎ ఛైర్పర్సన్ ఏ. విజయ నిర్మల మాట్లాడుతూ మహిళా సాధికారత సాధించాలంటే ప్రతి గృహం లోనూ మహిళలు ఎవరిపై ఆధారపడకుండా స్వావలంబన సాధించేందుకు ఈ జగనన్న తోడు పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో డ్వాక్రా సంఘాల మహిళలు కూరగాయలు, వస్త్ర వ్యాపార సంబధిత స్టాల్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ ఇంఛార్జి అనిత, యసిడి పిడి , బ్యాంక్ అధికారులు, ఇతర పలువురు మహిళా లబ్దిదారులు పాల్గొన్నారు.

## కవి సమయం


తేనే కంటే తీయనైనది
పా ల కంటే స్వచ్ఛమైనదీ
మల్లెపూవు కంటే పరిమళభరితమైనది
పసిడి కంటే మిన్నగా మెరిసేది
ప్రాచీన చరిత్రలో ప్రచురము పొందినది
అన్ని భాష లకు తల్లివంటిది
కవన ధారాలై అప్రతిహతంగా సాగేది
అన్నమయ్య పాదార్చనలో పునీతమైనది
వేల శతకా లకు జన్మనిచ్చినది
అన్ని భా షలందు దీటైనది
అందరూ మెచ్చినది మన తెలుగు భాష

కవిత రచన : సి హెచ్ ప్రతాప్

## పంచాంగం

మాసం : శ్రావణ; సప్తమి రా. 12.50 చిత్ర సా. 4.01 రా.వ. 9.29ల 11.03 | గురువారం 04-8-2022

a **మేషం** : సమయానికి నిద్ర, భోజనం ఉండదు. ఉద్యో గులకు పై అధికారుల ఒత్తిడి కలుగుతుంది. అవసరాలకు అనుకున్న సమయానికి ధనం చేతికి అందుతుంది. రాజకీయ నాయకులకు అనుకూలం. నూతన వ్యాపారములు చేయువారికి అనుకూలించును. ఆరోగ్యం బాగుంటుంది. పాత సన్నిహితులను కలుసుకుంటారు. b **వృషభం** : దూర ప్రయాణములు చేస్తారు. దర్ఘీరోగులు మాత్రం జాగ్రత్త అవసరం. పెద్దల సహకారం కలుగును. శరీర ఒత్తిడి అలసట ఎక్కువగా ఉంటుంది. నిరుద్యోగులకు ఉపశమనం కలుగుతుంది. పెద్దల సహకారం కలుగును. C **మిథునం** : దూరపు బంధువులతో ఇష్టాగోష్ఠి చేస్తారు. నూతన సినీ రంగంలో ప్రవేశించు వారికి గుర్తింపు కలుగుతుంది. విందు, వినోద కార్యక్రమాల్లో పాల్గొం టారు. ఆరోగ్యం బాగుండును. d **కర్కాటకం** : వృత్తి వ్యాపారాలు చేయువారు ముఖ్యమైన నిర్ణ యాలు తీసుకుంటారు. ఆధ్యాత్మిక, దైవ, సేవా కార్యక్రమాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. మీ బాధ్యతలు ఇతరులకు అప్పగించవద్దు. ఎంత సంపాధించినా ధనం నిలబెట్ట లేకపోతారు. మీ ప్రత్యర్థుల విషయంలో అప్రమత్తంగా మెలగండి. సహోద్యోగులు మనసు తెలిసి వ్యవహరిస్తారు. e **సింహం** : ఆర్థిక విషయాలలో ప్రోత్సాహకరంగా వుంటుంది. కష్టమైన పనులన్నింటిని దిగ్విజయంగా పూర్తిచేస్తారు. ఉద్యోగస్తులు ఒత్తిళ్ళు, ప్రలోభాలకు దూరంగా ఉండటం మంచిది. కుటుంబీకులు మీ అభిప్రాయా లతో ఏకీభవిస్తారు. కొబ్బరి, పండ్ల, పూల, కూరగాయలు, చిరు వ్యాపా రులకు పురోభివృద్ధి. f **కన్య** : బంధుమిత్రులను కలుసుకుంటారు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి. మీ మనస్సుకు ఆనందం కల్గించే పరిణామాలు చోటు చేసుకుంటాయి. ఆర్థికంగా లాభం. ప్రియతముల వైఖరిలో మార్పు, ఆనందం కలుగుతుంది. g **తుల** : బంధువుల ఆకస్మిక రాక మీకు ఎంతో ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఏదన్న అమ్మకానికి చేయు ప్రయత్నాలలో సఫలీకృతులు కాగలరు. నిరుద్యో గులకు సదవకాశాలు లభిం చినప్పటికిని వాటిని సద్వినియోగం చేసుకొలేకపోతారు. ఓర్పు పట్టుదలతో శ్రమించి అనుకున్నది సాధిస్తారు. పొదుపు ఆవశ్యకతను గుర్తిస్తారు. h **వృశ్చికం** : రిటైల్, రియల్ ఎస్టేట్ రంగాల వారు కీలక నిర్ణయాలు తీసుకుంటారు. కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడుపుతారు. మీరు మార్పు కోసం ఆరాటపడతారు. కొత్త ఆలోచనలు మీ మదిలో మెదులుతుంటాయి. i **ధనుస్సు** : బ్యాంకు వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల అవసరం. పెద్దల ఆరోగ్యము గురించి ఆందోళన చెందుతారు. గృహమునకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. ప్రైవేటు సంస్థలలోని వారికి పనిభారం అధికమవుతుంది. j **మకరం** : వృత్తి వ్యాపారాలకు సంబంధించి ముఖ్య మైన నిర్ణయాలు తీసు కుంటారు. ప్రముఖ వ్యక్తులను కలుసుకుంటారు. మీ ప్రతి భకు గుర్తింపు లభిస్తుంది. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్ల ధోరణి ఆందోళన కలిగి స్తుంది. మిత్రులను కలుసుకుంటారు. సోదరీ, సోదరులతో ఏకీభవించలేరు. ఉద్యో గస్తులు అధికారులతో సంభాషించునప్పుడు మెళుకువ అవసరం. k **కుంభం** : బ్యాంకుల ఆర్థిక సంస్థలతో వాయిదా పడతాయి. స్త్రీలు టి.వి.ఛానెళ్ళ కార్యక్రమాల్లో రాణిస్తారు. విద్యార్థుల్లో మనోధైర్యం, ఏకాగ్రత నెలకొంటాయి. దూర ప్రయాణాలు, పుణ్యక్షేత్రాల సందర్శ నలకు పథకాలు రూపొందిస్తారు. మీ అలవాట్లు, బలహీనతలు గోప్యంగా ఉంచటం క్షేమదాయకం. ఖర్చులు పెరిగే ఆస్కారం ఉంది. L **మీనం** : వృత్తి పరమైన సమా వేశాలకు అను కూలం. లక్ష్యసాధనకు మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. న్యాయ, బోధన కళారంగాలవారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. దీక్షా, పట్టుదలతో అనుకున్న లక్ష్యం సాధిస్తారు. వ్యాపారాల్లో భాగస్వామి సహాయ సహకారం లభిస్తుంది. మీ కళత్ర మొండివైఖరి మీకు చికాకు కలిగిస్తుంది. రుణయత్నాల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కుంటారు.



# లక్ష్మీదేవిని పూజిస్తే.. శుక్రగ్రహ దోషాలు తొలగిపోతాయట!

జీవితంలో కొన్ని సమస్యలకు పరిష్కారాలు వేరే కావచ్చు. అయితే మరికొన్ని సమస్యలకు అవసరాలకు డబ్బే ప్రధానం. ధనానికి ఇబ్బందులు, ఆర్థిక సమస్యలు, దారిద్ర్యంతో కష్టాలు అనుభవిస్తుంటే.. ఇక ఆలోచించకుండా శుక్రవారం మహాలక్ష్మీదేవిని పూజించాల్సిందే.

ఆ తల్లి కటాక్షం కావాలంటే అంకితభావంతో కూడిన పూజాభిషేకాలు జరపవలసి వుంటుంది. శుక్రవారం రోజున భక్తిశ్రద్ధలతో సేవించవలసి వుంటుంది.

అందువలన అమ్మవారు ప్రీతి చెందుతుందనీ, ఫలితంగా దారిద్ర్యం తొలగి పోయి సంపదలు ప్రసాదించబడతాయని పురోహితులు అంటున్నారు. అంతేకాదు అమ్మవారిని అర్చించడం వలన శుక్ర గ్రహ సంబంధమైన దోషాలు కూడా తొలగిపోతాయని ఆధ్యాత్మిక గ్రంధాలు




చెబుతున్నాయి.

అనుకున్న కార్యాలు దిగ్విజయంగా పూర్తికాకపోవడం, అవమానాలు ఎదురుకావడం, అనారోగ్యం వంటివి శుక్రగ్రహ దోషంతో ఏర్పడుతాయి. అందుచేత శుక్రగ్రహ దోషాలను తొలగించుకోవాలంటే..

లక్ష్మీపూజ తప్పనిసరి అని పండితులు అంటున్నారు. అందుచేత శుక్రవారం రోజున ఉపవాస దీక్షను చేపట్టి, అమ్మవారి ఆలయంలో...

ప్రదక్షిణలు చేయడం వలన ... పూజాభిషేకాలు జరపించడం వలన ఆశించిన ఫలితం లభిస్తుందని వారు సూచిస్తున్నారు.



# ఆర్ బి కె ల ద్వారా రైతులకు ఎరువులు సరఫరా చేయాలి




దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : రైతు భరోసా కేంద్రాల్లో రైతులు అవసరమైన ఎరువులను పంపిణీ చేయాలని సిపిఐ మండల కార్యదర్శి గరికిన రాజు డిమాండ్ చేశారు.ఎంతమంది ఉంటే అందరికీ సరిపడే విధంగా ఎరువులను ఇవ్వాలని అన్నారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ రైతులకు సరిపడే విధంగా ఎరువులు సరఫరా చేయాలే తప్ప, రైతులు ఎక్కువ మంది ఉండి ఎరువులు తక్కువగా ఇస్తే అది ఎంతవరకు ఉపయోగ పడుతుందన్నారు. జిల్లాలో వేలాదిమంది రైతులు ఉంటే కేవలం వందల్లో డిఎపి బస్తాలు తెచ్చి ఆన్లైన్ లో భూమి ఉన్న ప్రతి ఒక్కరికీ పది సెంట్ల నుండి పది ఎకరాల వరకు భూమి కలిగిన ప్రతి రైతుకు ఒక బస్తా డిఎపి ఇస్తే ఎంతవరకు ఉపయోగపడు తుందన్నారు. రైతు భరోసా కేంద్రాలను లక్షల కొలది డబ్బులు ఖర్చుపెట్టి బాగా ముస్తాబు చేసినా ఆ దిశగా పురుగుల మందులు, ఎరువులు, విత్తనాలు పూర్తిస్థాయిలో రైతు భరోసా కేంద్రాల్లో అందకపోతే దాని యొక్క ఉపయోగం ఏమిటని ఈ సందర్భంగా ప్రశ్నించారు. వెంటనే రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతు లకు అవసరమైన ఎరువులను పూర్తిస్థాయిలో ఇచ్చి అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. వెంటనే రైతులకు సరిపడా ఎరువులన్నీ కూడా రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అందజేసి అన్నివిధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# భారతీయ జనతా పార్టీలోకి చేరిన వీధి విక్రయదారులు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : బుధవారం వాల్తేరు మండలంలో జరిగిన ఒక సమావేశంలో భారతీయ జనతా పార్టీ విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి సమక్షంలో చిరు వర్తకులు, వీధి విక్రయదారులు చేసుకునే వారు ప్రధాని నరేంద్ర మోడీ పాలనకు, కరోనా విపత్కర పరిస్థితుల్లో అందించిన సేవలకు ఆకర్షితులై భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి దూసి రాణి, జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు ఎస్ఆర్ఎల్ఎన్.మురళి మోహన్ రాజు, జిల్లా స్వచ్ఛ భారత్ కన్వీనర్ ఆకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### పండుగ సీజన్ నేపథ్యంలో
## ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్ సిటీ రవాణాను బలోపేతం చేసుకున్న అమెజాన్ ఇండియా

విశాఖపట్నం : గత 2 ఏళ్లలో దేశ వ్యాప్తంగా భారతీయ రైల్వే వినియోగదారుల ప్యాకేజ్‌ల తరలింపును 5 రెట్లు వృద్ధి చేసుకోగా, 1-రోజు మరియు 2-రోజుల్లో చిత్తూరు మరియు విజయవాడలకు ప్యాకేజ్‌ల తరలింపు సాధ్యం అవుతోంది. భారతీయ రైల్వేతో తన కార్యాచరణ క్రియాశీలతను మరింత బలోపేతం చేసు కున్నట్లు అమెజాన్ ఇండియా నేడు ప్రకటించగా, వినియోగదారుల ప్యాకేజ్‌ల తరలింపుకు 325కు పైగా ఇంటర్-సిటీ రవాణా మార్గాలను ప్రారంభించింది. భారతీయ రైల్వేతో 2019 నుంచి కలిసి సేవలు అందిస్తుండగా, అప్పటితో పోల్చితే సేవలు 5 రెట్లు ఎక్కువ వృద్ధి చెందాయి మరియు దేశంలో అంతర్గత ప్రదేశాల్లో 1- రోజు మరియు 2- రోజుల్లో ఉత్పత్తుల పంపిణీ భరోసాను ఇవ్వడంలో కంపెనీ ముందంజలో ఉంది.

ఈ విస్తరణతో అమెజాన్ ఇండియా ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో చిత్తూరు మరియు విజయవాడ తదితర ప్రాంతాలకు భారతీయ రైల్వే సహకారంతో వినియోగదారుల ప్యాకేజ్ లను ఇప్పుడు తరలిస్తోంది.

# ఎస్సీ, ఎస్టీలను కార్పొరేట్ విద్యకు దూరం చేయడమే ప్రభుత్వ లక్ష్యమా

భీమునిపట్నం : ఎస్సీ, ఎస్టీ పేద విద్యార్థులు వారికి నచ్చిన కార్పొరేట్ పాఠశాలలో చదువుకొనే వెసులుబాటును కల్పించిన బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకానికి పంగనామాలు పెట్టడమే సర్కారు లక్ష్యమా అని టి డి పి రాష్ట్ర కార్యదర్శి, గంటా నూకరాజు ప్రభుత్వంను ప్రశ్నించారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ విద్యతోనే సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని, పేద విద్యార్థులకు కూడా ఉన్నతమైన విద్యను అందించి దేశానికే రాష్ట్రం రోల్ మోడల్ గా ఉంటుందని ప్రకటనలు చేసిన విద్యాశాఖమంత్రి, ముఖ్యమంత్రి నేడు ఎందుకు బెస్ట్ అవైలబుల్ పథకాన్ని రద్దు చేయాలనే సంకల్పంతో అడుగులు వేస్తున్నారో రాష్ట్ర ప్రజలకు తెలియ జేయవలసిన అవసరం ఉందని అన్నారు. రెసిడెన్షియల్ విద్యార్థులకు సంవత్సరానికి 30 వేల రూపాయలు, నాన్ రెసిడెన్షియల్ విద్యార్థులకు 20 వేల రూపాయలు చొప్పున ప్రభుత్వం మంజూరు చేస్తుందని గంటా నూకరాజు చెప్పారు. మరి ఈ పిల్లల చదువులు ప్రభుత్వానికి ఎటువంటి భారం పడుతుందో తెలియదు గాని బి.ఏ.ఎస్.ఎస్. పథకం ఎందుకు నిలిపివేయాలనుకున్నారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని గంటా నూకరాజు డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరిని ఖండిస్తూ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హై కోర్టు ఇచ్చిన తీర్పులో భాగంగా జీవో 19ని రద్దు చేసి పేద విద్యార్థులకు అండగా ఉండాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ఏపీలో పీఎంవైఏ కింద ఐఐఎఫ్ఎల్ హెచ్ఎఫ్ఎల్ 25 కోట్ల రుణాలు

విశాఖపట్నం (విజయభాను న్యూస్): ప్రధానమంత్రి ఆవాజ్ యోజన పథకం కింద ఐఐఎఫ్ఎల్

హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఆంధ్రప్రదేశ్ లో ఇప్పటివరకు 25 కోట్ల రుణాలు అందజేసినట్టు ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మొదటి డిజిటల్ హోమ్ ఫైనాన్స్ కంపెనీ గా ఐఐఎఫ్ఎల్ హెచ్ఎఫ్ఎల్ నిలుస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, మహారాష్ట్ర, పంజాబ్, హర్యానా, రాజస్థాన్, కర్ణాటక, గుజరాత్, మధ్యప్రదేశ్ మరియు ఉత్తరప్రదేశ్‌లలో ఆగస్ట్ 1, 2022 నాటికి 100కి పైగా బ్రాంచ్‌లకు విస్తరించిందని ఐఐఎఫ్ఎల్ హెచ్ఎఫ్ఎల్ ఈ విస్తరణతో మొత్తం బ్రాంచ్ నెట్‌వర్క్ జూన్ నాటికి 16 రాష్ట్రాలలో 268 బ్రాంచ్‌లకు విస్తరించిందన్నారు.

ప్రముఖ హోమ్ లోన్ సంస్థ వచ్చే ఆర్థిక సంవత్సరం నాటికి మొత్తం 350 బ్రాంచ్‌లు 2025-26 ఆర్థిక సంవత్సరం నాటికి 500 బ్రాంచ్‌లకు విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు.

# శిశువుకు తల్లిపాలే సంపూర్ణ ఆరోగ్యం?





అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ (విజయభాను న్యూస్) : మండలంలోని ఇరగాయి పంచాయితీ కేంద్రంలో గల అంగన్వాడి కేంద్రంలో బుధవారం నిర్వహించిన తల్లిపాల వారోత్సవం లో పంచాయితీ సర్పంచ్ మాదల. బుట్టికి. ముఖ్య అతిథిగా హాజరై తల్లిపాలను ఉద్దేశించి మాట్లాడారు శిశువుకు తల్లిపాలే మొదటి టీకాగా అనారోగ్యానికి తావివ్వకుండా శిశువును తల్లిపాలే సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇస్తుందని అన్నారు కావున గౌరవనీయులు ఆహారం ఆకుకూరలు వంటి విటమిన్ ఉన్న తిండిని ఉపయోగించాలని ప్రతి ఒక్క తల్లి ఇది పాటించాలని సూచించారు. అనంతారం ఇరా గాయి సచివాలయ కేంద్రంలో సచివాలయం పరిధిలో గల ఎనిమిది మంది అర్హులైన నూతన పింఛన్దారులకు పంచాయితీ సర్పంచ్ బుట్టికి చేతుల మీదుగా పింఛన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు అలాగే నేడు బోయే కానీ టీజర్ కార్యక్రమానికి వాలంటీర్లు జీలు సచివాలయ సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమానికి విజయవంతం చేయాలని సర్పంచ్ కోరారు.....- ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు మహిళలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సుంకరమెట్ట సచివాలయం పరిధిలోగల బంగాళ వలస అంగనవాడి కేంద్రంలో నిర్వహించిన తల్లిపాల మహోత్సవంలో ముఖ్యఅతిథిగా హాజరైన వైస్ ఎంపీపీ కొర్రా.సుమంజలి. మాట్లాడుతూ ప్రతి ఒక గర్భిణీ స్త్రీ గమనించవలసిన అటువంటి ముఖ్యమైన విషయం తల్లి ఆరోగ్యంగా ఉంటేనే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని సూచించారు.

ప్రతి ఒక్క గర్భిణి మంచిగా తిని ఆరోగ్యంగా ఉండాలని శిశువుకి సంపూర్ణ ఆరోగ్యం ఇస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో సుంకరమెట్ట పి హెచ్ సి డాక్టర్ కిరణ్ బాయి అంగన్వాడి కార్యకర్తలు మహిళపోలీస్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను

## అనంతగిరి జడ్పీటీసీ దీసరి గంగరాజు





అనంతగిరి(విజయభాను న్యూస్) : అనంతగిరి జడ్పీటీసీ దీసరి.గంగరాజు బుధవారం లంగుపర్తి పాఠశాలలో పర్యటించి

1)గత నాడు-నేడు 46 లక్షలతో పనులు చేపట్టి అర కొర పనులతో దుర్విని యోగానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని

2)రెండవ విడత (1.17 లక్షల) ఒక్క కోటి పదిహేడు లక్షలతో మంజూరైన నిధులతో అనుకూలమైన స్థలంలో భవనాలు తరగతి గదులు నిర్మించాలనిపాఠశాల సమస్యలపై విద్యార్థులను అడిగి తెలుసుకుని ఉపాధ్యాయులను కూడ అడిగి తెలుసుకుని పరిశీలించగా మొదటి విడత నాడు-నేడు లో 46.లక్షలు ఖర్చులు పెట్టినట్లు రికార్డులు చెబుతున్నాయి. వాస్తవానికి ఏ పని కూడ పూర్తి చేయకుండానే నిధులు దుర్వినియోగం చేసి బాత్రూమ్ గోడలతో పాటు వాటర్ ట్యాంక్ ర్ ఉండే బాగంలోనే గోడలు, మంచినీటి ట్యాంకర్ నాసిరకం,అవడం వలన వాటర్ ట్యాంక్ రు నీరు కారుతుంది.మరుగు దొడ్లు అస్తవ్యస్తంగా, అర కొరకగా,ఉన్నాయి పైపులు బిగించటం లేదు.అప్పట్లో అక్కడ పని చేసిన ప్రధానోపాధ్యాయులతో పాటుగా దానికి పర్యవేక్షణగా ఉన్న మండల అధికారుల కుమ్మక్కు అయి అన్ని పనుల్లోనూ నిర్లక్ష్యం కనబడుతోంది. ప్రభుత్వం నాడు-నేడు నిధులు విడుదల చేసి సత్వరముగా పనులు పూర్తి చేయాలని ఆదేశాలు ఉన్న ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేసి పనులు చేయకుండా నిధులు దుర్వినియోగం చేసి విద్యార్థుల భవిష్యత్ తో చెలగాటం ఆడుతున్నారు.పనులు చేయకుండా దుర్వినియోగానికి పాల్పడిన గత ప్రధానోపాధ్యాయులకు, ఇంజనీరింగ్ అధికారి ఏఈఈ ,సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరుగుతుంది ఇప్పుడు మరల రెండవ విడత 1.17 లక్షలతో ఒక్క కోటి పదిహేడు లక్షలతో నిధులు మంజూరు కావడం జరిగింది. సరైన స్థలంలో పాఠశాల నిర్మాణం చేపట్టాలని కోరడం జరుగింది. ఈ సమస్యలపై అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమీత్ కుమార్ దృష్టికి,ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి శ్రీ రోణంకి.గోపాలకృష్ణ దృష్టికి తీసుకుని వెళ్తానని అనంతగిరి జెడ్పీటీసీ దీసరిగంగరాజు, విద్యార్థులకు భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల కార్యదర్శి జన్ని. సుబ్బారావు పాఠశాల ఉపాధ్యా యులు పట్టాసి. కృష్ణారావు, ఒంటుబు. బాలన్న,బాబురావు, ఎల్.బి.ప్రసాద్, ఎన్.ప్రసాద్ ఉన్నారు.

# భద్రతా ప్రమాణాలు పాటించని సీడ్స్

## - యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి
## - టియన్‌టియుసి నాయకులు పొన్నమల్ల కొండబాబు



అచ్యుతాపురం ( విజయభాను న్యూస్ ) : భద్రతా ప్రమాణాలు పాటించని సీడ్స్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని అనకాపల్లి జిల్లా టియన్ టియుసి ప్రధాన కార్యదర్శి పొన్నమల్ల కొండబాబు డిమాండ్ చేశారు . బుధవారం సీడ్స్ పరిశ్రమలో విషవాయువులు లీకేజీ ఘటనపై సమగ్రమైన దర్యాప్తు జరిపించాలని ఆయన ఆధ్వర్యంలో బ్రాండిక్స్ పరిశ్రమ దగ్గర నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పొన్నమల్ల కొండబాబు మాట్లాడుతూ బ్రాండిక్స్ లో సీడ్స్ పరిశ్రమలో విషవాయువులు లీకై ఆస్పత్రి పాలైన మహిళా కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు .మహిళా కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని ఘటనకు కారణమైన యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు . మహిళా కార్మికుల ప్రాణాలు మీకు పట్టవా ఇంత జరిగినా సరే ఏమీ జరగలేనట్టు కంపెనీ యధాతథంగా కార్యకలాపాలు నిర్వహించడం ఎంతవరకు సమంజసమన్నారు . దీనిపై ప్రభుత్వం గాని యాజమాన్యం గాని తగు చర్యలు తీసుకోకపోతే భవిష్యత్ లో టియన్ టియుసి తరపున భారీ ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేరుగు మహేష్, ఎజ్జల శ్రీరామ్, ఉమ్మిడి కొండయ్య , బంగారయ్య, ధోని కాసుబాబు , మెరుగు తాతాజీ, ఎరిపల్లి ముత్యాలు , ఎజ్జల బీడుబాబు , ఎరిపల్లి బిడుబాబు తదితరులు పాల్గొన్నారు .

## టీడీపీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ దేవన్నకు మండల టీడీపీ నాయకుల ప్రగాఢ సంతాపం

## కుటుంబ సభ్యులకు పరామర్శించిన దారెల సర్పంచ్ పాండురంగ స్వామి..



అల్లూరిజిల్లా. విజయభాను. ముంచంగిపుట్టు మండలం ఏనుగురాయి పంచాయితి కొండపడ గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కిముడు దేవన్న అనారోగ్యంతో బాధపడుతు తుది శ్వాస విడిచారు విషయం తెలుసుకున్న మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు అనంతరం దారెల సర్పంచ్ పాండురంగ స్వామి మాట్లాడుతూ మాజీ సర్పంచ్ కిముడు దేవన్న గత 15 సంవత్సరాల నుండి తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని దేవన్న లేని లోటు తెలుగుదేశం పార్టీకి కుటుంబ సభ్యులకు తీరని లోటని దేవన్న కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఏ అవసరం వచ్చినా తమ దృష్టికి తీసుకు రావాలని ధైర్యంగా ఉండాలని సర్పంచ్ పాండురంగ స్వామి భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు కిలో బలరాం,మండల జనరల్ సెక్రటరీ జగత్ రాయ్,టీడిపి మండల టిఎన్ఎస్ఎఫ్ నాయకులు మజ్జి చిన్ని బాబు,తదితరులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కుందనపు బొమ్మ - శ్రావణ లక్ష్మి అలంకరణ

విశాఖపట్నం : వన్టౌన్ ప్రాంతంలోగల ఆర్యవైశ్య యువజన సంఘం లో జరుగుతున్న శ్రావణమాస సంబరాల్లో భాగంగా రెండవ శుక్రవారం సందర్భంగా రేపు (5-8-2022) మహిళల కోసం ప్రత్యేకంగా లి'కుందనపు బొమ్మ - శ్రావణ లక్ష్మి అలంకరణ'లి అనే వినూత్న అలంకరణ పోటీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు కట్టమూరి ప్రసన్న ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలలో ఆత్మస్థైర్యం, నాయకత్వ పటిమ పెంపొందించే విధంగా మహిళల కోసం మహిళల చేత నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆర్యవైశ్య మహిళలు సాంప్రదాయబద్ధంగా, అందంగా శ్రావణలక్ష్మి వలె అలంకరించుకుని పోటీలో పాల్గొనవలసి ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం సమాజంలో పాశ్చాత్య పోకడలతో నిర్వహిస్తున్న వికృత అందాల పోటీకి విరుద్ధంగా సాంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నట్లు శ్రావణమాసం సంబరాల కమిటీ చైర్పర్సన్ శ్రీమతి చెక్కా చందన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు నగరంలోని ఆర్యవైశ్య మహిళలందరూ అర్హులేనని తెలిపారు.

# ప్రపంచ తల్లి పాలు వారోత్సవంలో పాల్గొన్న

## అనంతగిరి జెడ్‌పిటిసి దీసరి గంగరాజు



అనంతగిరి (విజయబాను న్యూస్) : లుంగుపర్తి పంచాయితీ అంగన్వాడీ కేంద్రం లో నిర్వహించిన తల్లిపాలు వారోత్సవ కార్ర్యమానికి ఉద్దేశించి అనంతగిరి జెడ్ పి టి సి దీసరి.గంగరాజు మాట్లాడుతూ డబ్బపాలు వద్దు తల్లి పాలు ముద్దు నినాదం వాడుతూ తల్లి పాలు బిడ్డ కు పట్టడం వల్ల ఆరోగ్యం దృఢత్వం గా ఉంటుందని జ్ఞాపకశక్తి జ్ఞానం పెరుగుతుందని బిడ్డ ఎదుగుదల లోపించకుండా అలాగే గర్భం తోఉన్న తల్లి కి కావలిసిన పౌష్టికా హారం అందుతుందని శిశు సంక్షేమ శాఖ ద్వారా అందిస్తున్న వాటిని విని యోగించుకొని దృఢ త్వం కల్గిన బిడ్డను జన్మ ఇవ్వాలని తల్లు లకు గుర్తుచేశారు. ఈ కార్య క్రమంలో లంగుపర్తి పి.హచ్.సి. హెచ్.వి. పి.వెంకటలక్ష్మి, ఐసిడిఎస్ సూపర్ వైజర్ డి.ఝాన్సీ లక్ష్మి, అంగన్వాడీ యూనియన్ అధ్య క్షులు జి.కళవతి,మహిళ పోలీసు ప్రతిభ, ఏ.ఎన్.ఎమ్స రోజా, భవానీ, గిరిజన సంఘం మండల కార్యదర్శి జన్ని సుబ్బారావు, మానస సిబ్బంది డి.ఈశ్వరావు,గర్భిణీ లు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమాలు



సీమంతాలు నిర్వహిస్తున్న దృశ్యం

మాకవరపాలెం (విజయభాను న్యూస్) : మాకవరపాలెం మండలం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా కోటవురట్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు మాకవరపాలెం మండలం కొండల అగ్రహారం సెక్టార్ పరిధిలోని గంగవరం పంచాయతీలో సీతన్న అగ్రహారం అంగనవాడి కేంద్రంలో ఘనంగా సీమంతాలు కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్, ఎంపిపి రుత్తల సత్యనారాయణ, ఎంపిడిఓ అరుణశ్రీ, తహశీల్దార్‌తో వైసిపి మండల పార్టీ అధ్యక్షులు రుత్తల వాసు, ఎంపిటిసిలు, పలువురు సర్పంచ్‌లు, స్థానిక వైసిపి నాయకులు బంగారు నాయుడు, ఉమెన్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వరలక్ష్మి పాల్గన్నారు. అనంతరం అంగన్వాడీ కార్యకర్తలు ఆకర్షణీయంగా వేసిన పోషకాహార పదార్థాలతో వేసిన చిత్రపటాన్ని ఎమ్మెల్యే తిలకించారు. అంగన్వాడీ కేంద్రానికి అవసరమైన రిపేర్లు ప్రహరి గోడకు ప్రయత్నం చేసి సమస్య పరిష్కరించాలని ఎంపిడిఒకి సూచించారు.

అనంతరం ఎమ్మెల్యేను అంగన్వాడీ కార్యకర్తలు ఘనంగా సత్కరించారు.

# అభిజిత్ లో మృతి చెందిన కార్మికుని కుటుంబానికి 25 లక్షలు నష్ట పరిహారం ఇవ్వాలి



అచ్యుతాపురం (విజయభాను న్యూస్ ) : అభిజిత్ లో మృతి చెందిన కార్మికు కుటుంబాన్ని 25 లక్షలు నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని కో అప్షన్ జడ్పీటిసీ నర్మాల కుమార్, సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ రాము డిమాండ్ చేశారు. బుధవారం రావిపాలెం గ్రామానికి చెందిన రావి తాతబ్బాయి ఎస్ఈజెడ్ అభిజిత్ పరిశ్రమలో పనిచేస్తున్నాడు.

బుధవారం హౌస్ కీపింగ్ పనులు చేస్తూ భోజనం చేసిన తర్వాత ఒళ్లంతా చెమటలు పట్టడంతో కంపెనీ అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందినట్లు మృతిని కుటింబీకులు తెలిపారు.

మృతిని కుటుంబాన్నికి 25 లక్షలు నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# ప్లాస్టిక్ నిర్మూలనా చెక్ పోస్టులను తనిఖీచేసిన జివిఎంసి కమిషనర్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : నగరంలోని నిషేధిత ప్లాస్టిక్ ఇతర ప్రాంతాల నుండి రాకుండా అనుక్షణం పర్యవేక్షించి తనిఖీలు నిర్వహించాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి లక్ష్మీశ తెలిపారు. బుధవారం ఆయన భీమిలి, ఆనందపురం, మారికవలస తదితర ప్రాంతాలలో నగరంలోనికి నిషేధిత ప్లాస్టిక్ రాకుండా ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆనందపురంలోని పువ్వుల మార్కెట్ ను సందర్శించి మార్కెట్లో ప్లాస్టిక్ కవర్ల వినియోగం ఎక్కువగా ఉన్నందున, వాటి నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకోవాలని మండల రెవెన్యూ అధికారిని ఆదేశించారు. మార్కెట్ కమిటీతోను, చుట్టుపక్కల వున్న దుకాణాదారులతోను మాట్లాడి వారిలో ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహనలు కల్పించాలని, ఎవ్వరైనా నిషేధం ప్లాస్టిక్ నిర్మూలనకు విరుద్ధంగా వ్యవహరిస్తే వారి నుండి అపరాద రుసుం వసూలు చేయాలని ఆదేశించారు. ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల నుండి ప్లాస్టిక్ నగరంలో రాకుండా అను నిత్యం నిఘావుంచాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతం నుండి ప్లాస్టిక్ ను రాకుండా అడ్డుకట్ట వేసిన నాడు నగరంలో ఎక్కడా ప్లాస్టిక్ కనిపించదని తెలిపారు. చెక్ పోస్టులలో తనిఖీ చేసి నప్పుడు పట్టుబడిన ప్లాస్టిక్ ను రీసైకిల్ యూసేజ్ సెంటర్ కి పంపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిసి(రెవెన్యూ) ఫణిరాం, జోనల్ కమిషనర్లు ఎ వి రమణ, బి. రాము, ఎంఆర్‌ఒ వెంకటేశ్వర రావు, ఎంఆర్‌ఒ సిబ్బంది, జివిఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బార్ కౌన్సిల్ సభ్యుడు బైపా అరుణ్‌కుమార్ 72వ జన్మదిన వేడుకలు



విశాఖపట్నం (విజయ భాను న్యూస్) : పముఖ న్యాయ వాది,ఆంధ్ర ప్రదేశ్ బార్ కౌన్సిల్ సభ్యుడు బైపా అరుణ్ కుమార్ 72 వ జన్మదిన వేడుకలు మంగళ వారం విశాఖలో ఘనంగా నిర్వహించారు. అనేక మంది ప్రముఖులు, సహచర న్యాయవాదులు, శ్రేయోభి లాషులు, అభిమానుల సందడి మధ్య అరుణ్ కుమార్ కేక్ కట్ చేసి చిన్నారులకు పంపిణీ చేసారు. పలువురు ఆయనకు పూలమాలలతో, పుష్పగుచ్చాలతో, శాలువాలతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేసారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తన వాక్పటిమతో కోర్టులలో వాదించి ఎంతోమంది కక్షిదారులకు న్యాయం చేశారన్నారు.పేదలకు అండగా నిలిచి ఎంతోమందికి సహాయ మందించారని కొనియాడారు. ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.విశాఖ జిల్లా ఎస్సీ,ఎస్టీ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు చిన్నారావు,విశ్రాంత పబ్లిక్ ప్రాసిక్యూటర్ టీ.వీ.రమణ,బార్ కౌన్సిల్ సభ్యులు కృష్ణ మోహన్,సనపల మురళీకృష్ణ, పాకా సత్యనారాయణ న్యాయవాదులు ఐ ఎమ్ అహ్మద్,దేముడు,కదిరి రాము, సుమన్,కే ఎస్ సురేష్ కుమార్, జీ.సుబ్బా రావు, బోసుబాబు, బీ.రాజేంద్రప్రసాద్,పిల్లి శ్యాంబాబు,శంకర్,నిర్మల,ఎంపీటీసీ కుంచె మధు,జీవీఎంసీ కార్పొరేటర్ శశికళ తదితరులు పాల్గొని అరుణ్ కుమార్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.



### ప్రతీ ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలి - ఏ కొత్తపల్లి హెచ్‌ఎం వై.స్వర్ణలత

దేవరాపల్లి,(విజయభాను న్యూస్ ) : ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని ఏ. కొత్తపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై. స్వర్ణలత అన్నారు. ఆజాదీకా అమృత మహోత్సవం భారతదేశానికి స్వాతంత్రం లభించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశభక్తిని చాటి చెప్పేందుకు మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ రూపొందించిన వినూత్న కార్యక్రమంలో భాగంగా బుధవారం ఏ. కొత్తపల్లి విద్యార్థులు జాతీయ జెండా చేత పట్టుకుని స్వాతంత్ర సమరయోధులు వేషధారణలతో మేరా భారత్ మహాన్, ఎగరాలి ఎగరాలి.

# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమాలు

- అంగన్వాడి కేంద్రంలో సీమంతాలు కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే గణేష్
- గంగవరం పంచాయతీ సీతన్న అగ్రహారంలో అంగన్వాడీలు ప్రత్యేక కార్యక్రమం



అనకాపల్లి జిల్లా నర్సీపట్నం : అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజకవర్గం మాకవరపాలెం మండలం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా కోటవురట్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు మాకవరపాలెం మండలం కొండల అగ్రహారం సెక్టార్ పరిధిలోని గంగవరం పంచాయతీలో సీతన్న అగ్రహారం అంగనవాడి కేంద్రంలో ఘనంగా సీమంతాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ ఎంపీపీ రుత్తల సత్యనారాయణ ఎంపీడీవో అరుణశ్రీ తాసిల్దార్ తో పాటు వైసిపి మండల పార్టీ అధ్యక్షులు రుత్తల వాసు ఎంపీటీసీలు పలువురు సర్పంచులు స్థానిక వైసీపీ నాయకులు బంగారు నాయుడు ఉమెన్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వరలక్ష్మి తదితరులు కార్యక్రమానికి హాజరయ్యారు . అంగన్వాడీ కార్యకర్తలు ఆకర్షణీయంగా వేసిన పోషకాహార పదార్థాలతో వేసిన చిత్రపటాన్ని ఎమ్మెల్యే తిలకించారు. అంగన్వాడీ కేంద్రానికి అవసరమైన రిపేర్లు ప్రహరి గోడకు ప్రయత్నం చేసి సమస్య పరిష్కరించాలని ఎంపీడీవో కి సూచించారు. అనంతరం ఎమ్మెల్యేను అంగన్వాడీ కార్యకర్తలు ఘనంగా సత్కరించారు.



# వర్షాకాలంలో పశువులకు, గొర్రెలకు, మేకలకు, నట్టల నివారణకు పారుడు, వ్యాధులకు టీకాలను వేయించండి

### డాక్టర్ సాగిరి గణేశ్వరరావు, పశువైద్యాధికారి, కాశీపట్నం



అనంతగిరి (విజయభాను న్యూస్) : బుధవారం కాశీ పట్నం పంచాయతీ బంగా రమ్మ పేటలో 510 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు మరియు పారుడు వ్యాధి నివారణ టీకాలు వేయడ మైనది. కాశీపట్నం సంతలో అమ్ము తున్న గొర్రెలు మేకలను పరిశీలించి, అమ్మకం దారు లకు వ్యాధి బారిన పడిన జీవాలను సంతలో అమ్మకాలు జరపవద్దని హెచ్చరించడ మైనది. మాంస దుకాణాలను తనిఖీచేసి నాణ్య మైన మాంసం మాత్రమే విక్రయిం చాలని, దుకాణాలు శుభ్రంగా ఉంచు కోవాలని, ప్రతి మాంస విక్రయ దారుడు గ్రామ పంచాయతీ జారీచేసే మాంసవిక్రయ ధ్రువీకరణ పత్రం కలిగి ఉండాలని లేని పక్షంలో చట్టప్రకారం చర్యలు తీసుకోవలసి ఉంటుందని హెచ్చ రించడమైనది. వైఎస్ఆర్ సంచార పశు ఆరోగ్య సేవ 1962, అవగాహన కార్య క్రమంలో భాగంగా కాశీపట్నం సంతలో ప్రజలకు, గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతుల ముంగిట మెరుగైన పశువైద్యం అందాలనే ఉద్దేశంతో ప్రతిష్టాత్మకంగా ,అత్యాధునిక , పశు చికిత్సకు సంబంధించి అన్ని సౌకర్యాలు కలిగిన వైఎస్ఆర్ సంచార పశుఆరోగ్య సేవ 1962 వాహనాన్ని తీసుకు రావడం జరిగిందని ,దీని వల్ల మారుమూల గిరిజన గ్రామాలకు మెరుగైన పశువైద్యం సకాలంలో అందు తుందని, ఈ ఆకాశాన్ని రైతు సోదారులు వినియోగించుకోవాలని ఈ సంద ర్భంగా ప్రజలకు అవగాహన కల్పించ డమైనది. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్ సంచార పశు ఆరోగ్య సేవ సిబ్బంది, పశుసంవర్ధకశాఖ సిబ్బంది మరియు సచివాలయ పశుసంవర్ధక సాహాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా కాకాని వెంకటరత్నం జయంతోత్సవాలు

## జిల్లా పరిషత్ సి.ఇ.ఓ ., ఎన్.విజయ కుమార్



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : ఆజాది కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా జై ఆంధ్ర నేత కాకాని వెంకటరత్నం జయంతోత్సవాలు ఘనంగా నిర్వహించుకోవడం ఎంతో ఆనంద దాయకమని జిల్లా పరిషత్ సి.ఇ.ఓ., ఎన్.విజయ కుమార్ తెలిపారు. బుధవారం ఉదయం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో స్వతంత్ర సమరయోధుడు జై ఆంధ్ర ఉద్యమ నేత కాకాని వెంకటరత్నం జయంతోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా జిల్లా పరిషత్ సి.ఇ.ఓ., ఎన్.విజయ కుమార్, సమాచార శాఖ ఉపసంచాలకులు వి.మణిరామ్, డి.ఎస్.ఓ., ఎన్.సూర్యా రావులతో కలిసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సి.ఇ.ఓ., ఎన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ కాకాని వెంకటరత్నం 1900 సంవత్సరంలో కృష్ణా జిల్లా వుయ్యూరు మండలం ఆకునూరు గ్రామంలో జన్మించారని, వెంకటరత్నం , గాంధీజీ తో కలిసి ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్నారని తెలిపారు. కాకాని వెంకటరత్నం ఆంధ్ర రాష్ట్రం ఏర్పడడానికి ఎంతో కృషి చేశారని, గొప్ప స్వాతంత్ర సమరయోధుడని కొనియాడారు. సమాచార శాఖ ఉపసంచాలకులు వి.మణిరామ్ మాట్లాడుతూ కాకాని వెంకటరత్నం 1972లో జరిగిన జైఆంధ్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఎందరో స్వాతంత్ర సమరయోధుల కృషి, త్యాగం వల్ల మనకి స్వాతంత్రం సిద్ధించిందని వారి స్ఫూర్తితో మనం ముందుకు నడవాలని, వారి స్ఫూర్తితో యువత ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు.

అనంతరం వివిధ కళాశాలల నుండి హాజరైన విద్యార్థిని విద్యార్థులు స్వాతంత్ర సమరయోధులు గురించి ప్రసంగించారు.

అనంతరం వివిద కళాశాల విద్యార్థులకు వకృత్వపోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైట్ కళాశాల సీనియర్ ఫ్యాకల్టీ జి నాగేశ్వరరావు, గాజువాక జిల్లా పరిషత్ హై స్కూల్ పి.ఎస్. అసిస్టెంట్ పి రాజారావు, స్కూల్ గేమ్స్ పెడరేషన్ సెక్రటరీ సి.హెచ్ వెంకట్ రెడ్డి, డైట్ కళాశాల సీనియర్ అధ్యాపకులు జి.జి.ఎస్.నాగేశ్వరరావు, నారాయణ, శ్రీ చైతన్య, ప్రియాంక హై స్కూల్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# విభజన హామీలు అమలు చేయండి : లోక్‌సభలో తెదేపా డిమాండ్



దిల్లీ: విభజన చట్టంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెదేపా ఎంపీ కె.రామ్మోహన్ నాయుడు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రీయ విశ్వవిద్యాలయాల సవరణ బిల్లుపై లోక్‌సభలో జరిగిన చర్చలో మాట్లాడిన రామ్మోహన్ నాయుడు.. దేశ అవసరాల దృష్ట్యా బిల్లును స్వాగతిస్తున్నట్లు చెప్పారు. "విశ్వవిద్యాలయాల సవరణబిల్లులో అదనపు వర్సిటీలను ప్రతిపాదించారు. ప్రాంతీయ కేంద్రాలను కేంద్రం బిల్లులో ప్రతిపాదించింది. ఈ రెండింటిని విశాఖలో ఏర్పాటు చేయాలి. గతంలోనే భూములిచ్చినా.. కేంద్ర సంస్థల నిర్మాణాలు ఏపీలో నెమ్మదిగా సాగుతున్నాయి. తగిన నిధులు కేటాయించి త్వరిత గతిన నిర్మాణాలు పూర్తయ్యేలా చూడాలి. ఏపీ పునర్విభజన చట్టం 2014 ప్రకారం రాష్ట్రంలో ట్రిపుల్ ఐటీ, ఎన్ఐటీ, ఐఐఎం, సెంట్రల్ యూనివర్సిటీ, పెట్రోలియం యూనివర్సిటీకి స్థలాలు కేటాయించినా నేటికీ నిర్మాణాలు పూర్తి కాలేదు. గిరిజన వర్సిటీకి కేంద్రం తన వాటాను ఖర్చు చేసి వెంటనే వర్సిటీని ఏర్పాటు చేయాలి" అని రామ్మోహన్ నాయుడు కోరారు.

# ధరలపై కేంద్రం దిద్దుబాటు చర్యలు చేపట్టాలి

## : వైఎస్సార్‌సీపీ ఎంపీలు



ఢిల్లీ: దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, కేంద్రం దదిద్దుబాటు చర్యలు చేపట్టాలని వైఎస్సార్‌సీపీ ఎంపీ మార్గాని భరత్ రామ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "ఈ రెండేళ్లలో ధరలు రెండు రెట్లు పెరిగాయి. దిగుమతులు పెరిగిపోవడం వల్ల ఆర్థిక వ్యవస్థ దెబ్బతింది. జీడీపీ తొమ్మిది నుంచి ఏడు శాతానికి పడిపోయింది. చమురు దిగుమతి వల్ల ఎకానమీపై భారం పెరిగింది. అందుకే.. ప్రత్యామ్నాయ ఇంధన వనరులు అందుబాటులో తేవాల్సిన అవసరం ఉంది. ఈ సమయంలో సోలార్ ఎనర్జీ విషయంలో కేంద్ర తీరు సరికాదు. నదుల అనుసంధానంతో కరెంట్ ఉత్పత్తి పెంచే అవకాశం ఉంది. వంట గ్యాస్ ధరలు తగ్గించాలి.పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తేవాలి. ఉక్రెయిన్ రష్యా యుద్ధం వల్ల పామాయిల్ రెట్లు పెరిగాయి. కానీ వాటి ధరలు తగ్గించే చర్యలు తీసుకోవాలి. తిరుమల తిరుపతిపై జీఎస్టీ రద్దు చేయాలి. హిందువుల మనోభావాలు కాపాడాలని ఎంపీ మార్గాని భరత్ కేంద్రాన్ని కోరారు.

**కేంద్రం ఆదుకోవడం లేదు**

ధరల పెరుగుదలపై కేంద్రం కారణాలు మాత్రమే చెప్తోందని.. ఎవరిని ఆదుకోవడం లేదని వైఎస్సార్సీపీ ఎంపీ వంగా గీత తెలిపారు. ప్రజలు కూడా అదే సమస్యలతో బాధపడుతున్నారు. ధరల పెరుగుదలతో తీవ్ర కష్టాలపాలు అవుతున్నారు. మానవతా దృక్పథంతో ప్రజలను ప్రధాని ఆదుకోవాలి. ప్యాకేజీ ఫుడ్ పై జీఎస్టీ వేయడం దారుణం. కష్టాలు ఉన్నా.. ఏపీలో సీఎం వైఎస్ జగన్ అందరికీ సంక్షేమ పథకాలు ఇస్తున్నారు. మేం గడప గడప కార్యక్రమం కింద ప్రజల వద్దకు వెళితే.. ధరల తగ్గించేలా పార్లమెంట్‌లో మాట్లాడాలని అడుగుతున్నారు అని ఎంపీ వంగా గీత పేర్కొన్నారు.

# గీతంలో ఆజాదీకా అమృత్ మహోత్సవ్ పుస్తక ప్రదర్శన



సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : భారత స్వాతంత్ర్య 75వ సంవత్సర ఉత్సవాలలో భాగంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యారయంలో ఆగష్టు 1 వతేదీ నుంచి నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా బుధవారం తేది.03.08.2022న ప్రత్యేక పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. గీతం నాలెడ్జి రిసోర్స్ సెంటర్ లో ఏర్పాటైన పుస్తక ప్రదర్శనలో భారత స్వాతంత్ర్య చరిత్రకు సంబంధించిన గ్రంధాలతో పాటు మహత్మ గాంధీ, నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ రచనలు, చారిత్రక గ్రంధాలు, నాటి ఉద్యమ వివరాలను తెలిపే రచనలను ప్రదర్శనగా ఉంచినట్లు గీతం డిప్యూటీ లైబ్రేరియన్ డాక్టర్ సిబ ప్రసాద్ పాండా తెలిపారు. ఈ నెల 15 వతేదీ వరకు ఈ ప్రత్యేక పుస్తక ప్రదర్శనను సందర్శకుల కోసం తెరచి ఉంచుతామన్నారు. కాగా గీతం ఎన్.సి.సి. మహిళా కేడెట్ ల ఆధ్వర్యంలో స్థానిక రుషికొండ పరిసర ప్రాం తాలలో 75 రకాల మొక్కలను నాటినట్లు ఎన్.సి.సి. మహిళా విభాగం అధికారిణి డాక్టర్ పరిమళావేణు తెలిపారు. అలాగే 15 వతేదీ వరకు పలు క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడానికి విశ్వవిద్యాలయం ఏర్పాట్లు చేస్తున్నట్లు గీతం కేంపస్ లైఫ్ ప్రొ -వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ రావు తెలిపారు.

## 49వ వార్డులో పరిధిలో పలు అభివృద్ధి పనుల నిర్మాణానికి

# శంఖుస్థాపన చేసిన నగర మేయర్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజా ప్రతినిధులతో కలిసి ముందుకు వెళ్తున్నట్లు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె 5వ జోన్, 49వ వార్డు పరిధిలోని బర్మా కాలనీ లోని విఅర్ గార్డెన్స్ తదితర ప్రాంతాలలో సుమారు రూ.101 లక్షల రూపాయలతో ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు, స్థానిక వార్డు కార్పొరేటర్ అల్లు శంకర రావుతో కలిసి శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో అందరూ సహకారంతో నగరంలో ఉన్న ప్రతి వార్డుని అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా వార్డులో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరించేందుకు దృఢ సంకల్పంతో ఉన్నామన్నారు. వార్డులో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా త్రాగు నీరు, విద్యుత్తు, పారిశుధ్యంతో పాటు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని తెలిపారు.

వైఎస్ఆర్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, గతంలో ఎన్నడూ లేనివిధంగా పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, వాలంటరీ వ్యవస్థ ద్వారా వివరాలు సేకరించి అర్హులైన కొత్తవారికి ఈ నెలలో పింఛన్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, కార్పొరేటర్ కంపా హనూక్, జోనల్ కమిషనర్ కృష్ణ, కార్యనిర్వాహక ఇంజనీర్, వైఎస్ఆర్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ విడనాడండి

# కీర్తివంతులు కండి

**- జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి లక్ష్మీశ**



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : భావితరాలకు మంచి వాతావరణం కల్పించేందుకు ప్లాస్టిక్ ను విడనాడాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి లక్ష్మీశ పిలుపునిచ్చారు. బుదవారం ఆయన భీమిలిలోని అనిల్ నీరుకొండ సైన్సు టెక్నాలజీ కాలేజీలోని విద్యార్థులకు ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మనం ఉపయోగిస్తున్న ప్లాస్టిక్ లో ప్రాణాంతకమైన రసాయనాలు వున్నాయని, అవి మనకు తెలియకుండా ప్లాస్టిక్ కవర్లలో తెచ్చుకున్న ఆహారంలో మిళితమై మన దేహంలోనికి ప్రవేశించి భయంకరమైన గ్యాస్ ట్రబుల్, క్యాన్సర్ రావడానికి కారణం అవుతుందని తెలిపారు. మనం వాడి పడేసిన ప్లాస్టిక్ కాలువల ద్వారా చెరువులు, గెడ్డలు, సముద్రంలో కలుస్తాయని, వాటిని తినడం వలన పశు పక్ష్యాదులకే కాకుండా జలజీవ రాశులకు హాని కలుగుతుందని తెలిపారు. ఆవులు ద్వారా వచ్చే పాలు, చేప మాంసం మొదలగునవి మనం సేవించుటవలన మనకి కూడా మనకు తెలియకుండా వివిధ రకాల జబ్బుల పాలౌతున్నాము. ప్రతి విద్యార్థి ప్లాస్టిక్ నిర్మూలన కొరకు ఒక యజ్ఞంలా ప్రతిజ్ఞ పూని మీ తల్లిదండ్రులకు, స్నేహితులకు ప్లాస్టిక్ వలన కలుగు అనర్థాలపై అవగాహన కల్పించి వారిలో చైతన్యం వచ్చే విధంగా ప్రయత్నించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జివిఎంసి డిసి(రెవెన్యూ) ఫణిరాం, జోనల్ కమిషనర్లు ఎ వి రమణ, బి. రాము, అనిల్ నీరుకొండ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణా రావు, కాలేజి హెచ్ఓడి లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యకు అత్యధిక

# ప్రాధాన్యత ఇస్తున్నాం

**ఏయూను సందర్శించిన అమెరికా నావికాదళ సిబ్బంది**



ఆంధ్రవిశ్వవిద్యాలయం (విజయభాను న్యూస్) : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని బుధవారం మధ్యాహ్నం అమెరికాకు చెందిన నావికా దళ సిబ్బంది సందర్శించారు. వీరితో ఏయూ పాలక మండలి సమావేశ మందిరంలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో అమెరికన్ కాన్సులేట్ జనరల్(హైదరాబాద్) డిప్లమసీ ఆఫీసర్ డేవిడ్ మోయర్ సైతం పాల్గొన్నారు. చారిత్రక ప్రాధాన్యత కలిగిన విశ్వవిద్యాలయంగా ఏయూ నిలుస్తోందన్నారు. ఏయూకు బలమైన పూర్వవిద్యార్థుల వ్యవస్థ ఉందని వారికి వివరించారు. ఏయూ అమెరికన్ కార్నర్ ఏర్పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి ఆలోచనలతో సాకారం అయిందన్నారు. అమెరికన్ కాన్సులేట్ డిప్లమసీ ఆఫీసర్ డేవిడ్ మోయర్ యాట్లాడుతూ ఏయూ సహకారంతో విద్యార్థులకు ఉపయుక్తంగా నిలచే అమెరికన్ కార్నర్ ఏర్పాటు సాధ్యపడిందన్నారు. మంచి వ్యవస్థకు ఏయూ స్తానం కల్పించిందన్నారు.

ఈ సందర్భంగా ఏయూ ప్రాంగణంలో మెక్కలను నాటారు. కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, పాలక మండలి సభ్యులు ఆచార్య జేమ్స్ స్టీఫెన్, ఆచార్య ఎస్.హరననాథ్, ఆచార్య ఎన్.ఏ.డి పాల్, ఎన్.విజయ్ మోహన్, ఎన్.ఎం యుగంధర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అమెరికన్ కార్నర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎన్‌సిసి విద్యార్థినులతో అమెరికన్ నేవీ సిబ్బంది సమావేశమయ్యారు. తమ వృత్తి విధులు, నావికాదళం సేవలు అందిస్తున్న విధానం తదితర అంశాలను, తమ అనుభవాలను పంచుకున్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com